13-12-1991 శుక్రవారం 12 పేజీలు సంపుటి :62 సంచిక :49 విడిప్రతి : రు 1.50 లు

Regd. No. H.N.L. 18

జిల్లారైతు

స్థాపకుడు : నెల్లూరు వెంకటరామానాయుడు

కలర్ ఆటో జెరాక్స్
శ్రీ రాఘవేంద్ర ఆటో జెరాక్స్
రాధ థియేటర్ ఎదురుగా
నెల్లూరు.
ఫోన్ : 23649

నక్సలైట్లతో ప్రత్యక్ష యుద్ధం

విఫలమైతే ప్రభుత్వ మనుగడకు ప్రమాదమని తెలిసినా ముఖ్యమంత్రి సాహసం

రాష్ట్రంలో నక్సలైట్లకు, పోలీసులకు మధ్య ప్రత్యక్ష యుద్ధం ప్రారంభమైంది. దోబూచులాటగా, దాగుడుమూతలుగా వుండిన వ్యవహారం కాస్త కత్తికి కత్తి, దెబ్బకు దెబ్బ అన్న సవాల్ వైఖరిని సంతరించుకున్నది.

ఎన్టీరామారావు హయాం నుంచి నక్సలైట్లపై తీవ్ర చర్యలకు అనుమతి ఇవ్వమని పోలీసు అధికారులు అడుగుతూనే వుండినారు. ఒక వంక నక్సలైట్లు తెలంగాణా జిల్లాలను తమ పరిపాలనలోని ప్రాంతంగా భావించుకొని ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తుంటే తమ చేతులు కట్టిపడేసి, కేవలం సాక్షులుగా చూస్తూ వుండమంటున్నారని పోలీసు అధికారులు వాపోతున్నారు. ఏదో ఒక తీవ్రవాద దళాన్ని పట్టుకోవడానికి పకడ్బందీగా పథకం పన్ని రాత్రింబవళ్ళు కష్టపడి సమాచారం సేకరించి, ఆచరణలోకి దిగబోయే సరికి ఏదో ఒక రాజకీయ వత్తిడితో వెను తిరగవలసి రావడం, కష్టపడి పట్టుకున్న తీవ్రవాదులను కిడ్నాపుల బెదిరింపులతో ప్రభుత్వం విడిచిపెడ్తూంటే చూస్తూ వూరోకోవలసి రావడం, నెలల తరబడి ఇళ్ళు విడిచి పెట్టి అడవులలో అనుక్షణం ప్రాణాపాయకర పరిస్థితులలో డ్యూటీలు చేసే పోలీసులు ఎన్‌కౌంటర్లకు పాల్పడితే ప్రభుత్వం నుంచి మద్దతు రాకపోగా, విమర్శలకు గురికావలసి రావడం ; న్యాయ విచారణ ఎదుర్కోవలసి రావడం, ఇంటరాగేషన్ పూర్తయ్యే లోగానే పట్టుబడిన తీవ్రవాదులను ఏదో ఒక రూపంలో విడిచి పెట్టవలసి రావడం, నక్సలైట్లు పోలీసులను చంపినప్పుడు ఎవరూ సీరియస్‌గా తీసుకోక పోవడం వంటి పరిణామాలు పోలీసు అధికారులను సిబ్బందిని చాలా కాలం నుంచి కలత పెడుతుండినాయి. తమ చేతులు కట్టిపడేసి, నక్సలైట్లను అదుపు చేయలేని అసమర్థులని నిందిస్తున్నారని వారు వాపోతుండేవారు. అయితే వారి గోల ఏ ముఖ్యమంత్రి వినిపించుకోలేదు. తెలంగాణా ప్రాంతంలో తనకున్న ఆస్తులు, కుటుంబ సభ్యుల రక్షణ దృష్ట్యా ఎన్టీరామారావు పోలీసులకు కళ్ళెంవేసి వుంచారు. ఆ తరువాత వచ్చిన చెన్నారెడ్డి త్రిసూత్ర పథకమని, నక్సలైట్ల భావ ప్రచారానికి స్వేచ్ఛ అని ప్రయోగాలు చేయడంతో పరిస్థితి పోలీసుల అదుపు తప్పిపోయింది. జనార్దనరెడ్డి ముఖ్యమంత్రి అయ్యేనాటికి నక్సలైట్లు తెలంగాణా జిల్లాలన్నిటిలో స్థిరపడిపోయారు. అటవీ ప్రాంతాలోనే గాక పెద్దపట్టణాల్లో సైతం వారు చెప్పిందే శాసనంగా చలామణీ అయ్యే పరిస్థితి ఏర్పడింది. దీనికంతటికి పరాకాష్ఠగా, పీపుల్స్‌వార్ తీవ్రవాదులు ఆంధ్ర, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లోని అటవీ ప్రాంతాలను ఒక ప్రత్యేక ప్రాంతంగా ప్రకటించి, దండకారణ్యమంతటిలో తమ అనధికార ప్రభుత్వం ఏర్పాటు చేయాలని పథకం పన్నినట్లు వెల్లడైంది. అదే జరిగితే పంజాబ్.

కొరవ 7 పేజీలో

నెల్లూరులోనూ ప్రవేశ్నానుతున్న తీవ్రవాదం

పిడబ్ల్యుడి శిక్షలు

కాంట్రాక్టర్లకు జైలు – ఇంజనీర్లకు ఉద్వాసన ?

నెల్లూరు పిడబ్ల్యుడిలో 1979 ప్రాంతంలో జరిగిన బంగిల్ క్లియరెన్స్ పనులకు సంబంధించి ఆ మధ్య ఎసిబి కోర్టు విధించిన శిక్షలను హైకోర్టు ఖరారు చేసినట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది. ఈ పనులలో అవకతవకలు జరగడం దానిపై అప్పటి ఎస్.ఇ. శ్రీ సీతారామరాజు దర్యాప్తు జరిపి అసెంబ్లీలో జరిగిన ఆందోళన దృష్ట్యా ఎసిబికి పైలు అప్పగించడం, వారు ప్రాసిక్యూషన్ కేసు దాఖలు చేయడం తెలిసిందే ! అప్పటిలోని ప్రభుత్వం పలువురు ఇంజనీర్లను సస్పెండ్ చేసింది. రెండేళ్ళ క్రితం నెల్లూరులో ప్రత్యేకంగా నెలకొల్పిన ఎసిబి కోర్టు కాంట్రాక్టర్లు, ఇంజనీర్లు, దోషులని భావించి పైలు శిక్షలు వేసింది. దానిపై హైకోర్టుకు అప్పీలు

కొరవ7 పేజీలో

ప్రపంచ దేశాల వార్తా వినోదాలు
ఇక మీ టీ.వీ లోనే చూడండి



CONTACT:
AL-NAZZA
SATELLITE TV PEOPLE
15/116, BRINDAVANAM
OPP : BABU COOL DRINK
NELLORE
PHONE: 28678
with Best Compliments
OCEAN CARE
HI-HARVEST TECHNIQUES
NALINI HEBBAR & RAJ GIRIHEBBAR
CONSULTANTS
PHONE: 27026

ఉద్యోగ [సమాచారమ్ము]

గ్రామీణ యువతకు సదవకాశము
(JOB NEWS AT YOUR DOOR-STEP)

మీరు గ్రామాలలో వుంటూ ఎన్నో ఉద్యోగ అవకాశాలను జార విడుచుచున్నారు !

ప్రతి సంవత్సరము జనవరి నుండి డిసెంబరు లోపం రాష్ట్ర, కేంద్ర, బ్యాంకు, రైల్వే, పోలీసు, L.I.C R.T.C. మరియు వివిధ శాఖలలో వివిధ ప్రకటనల సమాచారం అందని యువతీ యువకులు ఎన్నో అవకాశాలను జార విడుచుకొనుచున్నారని గుర్తించి వారి ఉజ్వల భవిష్యత్తుకై అన్ని ఉద్యోగ ప్రకటనలను, పూర్తి వివరములతో దరఖాస్తు ఫారములను సంవత్సరము పొడుగునా పంపగలము.

కావున అర్హులైన అభ్యర్థులు తమ పూర్తి బయోడేటా (అర్హత, వయస్సు, రుసుం ఇతర వివరాలు) నుక్రింది అడ్రసుకు పంపవలసినది. ఇందుకు మీరు చెల్లించ వలసిన మొత్తము సంవత్సరమునకు రూ. 125/- లేదా మీరు కేవలం రూ. 25/- D.D. /M.O/Postal Order ద్వారా పంపి మీ పేరు నమోదు చేసుకొని మిగిలిన పైకము 31-12-91 లోగా పంపి మీ భవిష్యత్తుకు బంగారుబాట వేసుకొనండి.

'' మీరు **1992** లో ఏదో ఒక ఉద్యోగం సాధించాలి. అందుకు మీ ప్రయత్నం మా సహాయం అందుకోండి ''

మీ ఉద్యోగాభిలాషి,

న్యూ అనిల్ బుక్ సెంటర్, ట్రంకురోడ్, నెల్లూరు.

[New Anil Book Centre :
Escorting you to BRIGHT FUTURE]

Visit our New Extension Show Room:

మీ ఉద్యోగవిజయానికి కావలసిన అన్నిరకాల అప్లికేషన్స్, మేగజైన్స్, అకడమిక్, కాంపిటెటివ్, మెడికల్ & ఇంజనీరింగ్, NCERT, తెలుగు అకాడమి, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్, CAIIB. డిపార్టుమెంటల్ టెస్ట్, ఇంగ్లీషు & తెలుగు నవల్స్, LAW, BEd, TTI, Seasonal Greetings మరియు జనరల్ బుక్స్, లెటర్ క్వాలిటి పేపర్సుతో అన్నిరకాల Study Materials.

పార్టీ ఎన్నికలు ఫార్సు కాదా ?

కాంగ్రెస్ సంస్థాగత ఎన్నికలు ; వివిధ స్థాయిలలో జరుగవలసిన ఎన్నికలకు తేదుల నిర్ణయము ; జనవరి మధ్య నాటికి అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నిక కూడా జరిగి పోతుందట. రోజుకొకరు చొప్పున మారే అఖిల భారత కాంగ్రెస్ ప్రతినిధులు రెండు రోజులకొకసారి పార్టీ ఎన్నికలు నిర్ణీత కార్యక్రమం ప్రకారం నిరాఘాటంగా జరిగి పోతాయని, వాయిదా ప్రసక్తి లేదని ప్రకటనలు చేయడం ; రాజకీయ నాయకులకు వెట్టి చాకిరి చేస్తున్న దినపత్రికలు వాటిని ప్రకటించడం ; ఎన్నికల నిర్వహణకు రిటర్నింగ్ ఆఫీసర్ల నియామకం ; పరిశీలకుల ఏర్పాటు ; వీరి నియామకాల మీద వివాదం వాటి మీద అధిష్టాన వర్గం వద్దకు రాయబారాలు ; సభ్యత్వ తగాదాలు .... ఈ తతంగమంతా చూస్తూంటే ఎవర్ని ఫూల్స్ చేయడానికి ఈ ప్రహసనం అనిపిస్తుంది.

పార్టీ ఎన్నికలనేది ఒక పెద్ద ఫార్స్ ప్రతి ఏడూ జరుగుతున్న హాస్యాస్పదమైన ప్రహసనం. కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ వాదులు ఆత్మవంచన చేసుకుంటున్న అలవాటు. రేపు అనేదానికి రూపులేదన్నట్లుగా, పార్టీ ఎన్నిక అనే మాట నిజం లేకుండా పోయింది ; నమ్మకం కోల్పోయింది. ఒక సంవత్సరం కాదు ఒక దశాబ్దం కాదు, ఎంత కాలమైంది కాంగ్రెస్ సంస్థాగత ఎన్నికలు జరిగి ? నామినేషన్ పద్ధతి నాటుక పోయి ఎంత కాలమైంది ? కాంగ్రెస్ వాదులు వాటి విషయం మరచిపోయి ఎంత కాలమైంది ? . అసలు ఈతరం కాంగ్రెస్ వాదులకు సంస్థాగత ఎన్నికలు తెలుసా ? అవి ఎట్లా జరుగుతాయి. ఎంత పకడ్బందీగా జరుగుతాయి, ఎంత ఉద్రేకోత్సాహ వాతావరణంలో స్పర్ధ ప్రతిస్పర్ధలతో వేడి వేడిగా నిర్వహింపబడతాయి అనేది కనలేదు సరే విననైనా విన్నారా ? సంస్థాగత ఎన్నికలకు ఓటర్ల లిస్టు తయారి ; నామినేషన్లు, పరిశీలన, ఆమోదము— తిరస్కరణ ; పోలింగు పెట్టెలు, సభ్యులు పోలింగ్ బూత్‌లకు పోయి ఓటు వేయడం, ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన ; ప్రతిష్ఠగా తీసుకోబడుతుండిన జయాపజయాలు ... శాసనసభ, సాధారణ ఎన్నికల వలె కాంగ్రెస్ పార్టీ ఎన్నికలు జరిగేవంటే నేటి యువతరం కాంగ్రెస్ వారు నమ్మగలరా ? ఇవన్నీ కాకమ్మ కథల క్రింద త్రోసి వేస్తారు. సంస్థాగత ఎన్నికలనేవి గత చరిత్ర ; కాంగ్రెస్ చరిత్ర గ్రంథంలో వాటిని ఒక అధ్యాయంగా చేర్చవచ్చు.

నాకు తెలిసి గత అర్థ శతాబ్ద కాలంలో నెల్లూరు జిల్లాలో కాంగ్రెస్ సంస్థాగత ఎన్నికలు ఒక్కసారి జరిగాయి. నెల్లూరు టౌన్‌లో అటువంటి ఎన్నికలను చూచే అవకాశం నాకు కలిగింది. తిప్పరాజు వారి సత్రం పోలింగ్ స్టేషన్ ; ఓటర్ల లిస్టులోని కాంగ్రెస్ సభ్యులు ఒక్కొక్కరు వచ్చి ఓటు వేసి పోవడం, అభ్యర్థులకు వచ్చిన ఓట్ల సంఖ్యతోటి

పాత జ్ఞాపకాలు — కొత్త అనుభవాలు

ఫలితాలు ప్రకటింపబడడం జరిగేది. జిల్లా వ్యాప్తంగా కూడా నిర్ణీత నియోజక వర్గాల వారిగా ఇదే విధంగా జరిగేది. లోక్ సభ, శాసనసభలకు దేశంలో ఎక్కడైనా, ఎవరైనా, ఓటరైవుంటే పోటీ చేసే అవకాశం ఎట్లా వుందో, కాంగ్రెస్ సంస్థాగత పదవులకు కూడా జిల్లాలోని ఆనాటి పదమూడు తాలుకాలలో ఎక్కడైనా పోటీ చేసే వీలుండేది. ఒకసారి జమీన్‌రైతు రామానాయుడు గారు పి.సి.సి. సభ్యుడుగా కావలి దర్శితాలూకా నుండి ఎన్నికైనారు. 1946 లోననుకుంటాను— జిల్లా కాంగ్రెస్ సర్వ సభ్య సమావేశం బృందావనంలోని పార్టీ కార్యాలయంలో జరిగింది. కీ.శే. బొమ్మాక శేషరెడ్డి గారు రామానాయుడు పత్రికలో కాంగ్రెస్ వాదులను విమర్శిస్తున్నాడు. అతని మీద క్రమ శిక్షణ చర్య తీసుకోవాలని ప్రతిపాదించాడు. దానిపై శ్రీ రేబాల దశరధరామిరెడ్డి పత్రికా సంపాదకుడుగా రామానాయుడు వేరు, పి.సి.సి. సభ్యుడుగా రామానాయుడు వేరని, అందువల్ల క్రమశిక్షణ చర్య తీసుకోవడం సమంజసం కాదని కోర్టులో వాదించినట్లు వాదించారు. రామానాయుడు గారి కలం పోటుకు దశరధరామిరెడ్డిగారు కూడా గురియైన వారే ; కానీ, దశరధరామి రెడ్డి గారు న్యాయదృష్టిని విశాల భావాన్ని ప్రదర్శించారు. సమావేశం దశరధరామిరెడ్డి గారి అభిప్రాయాన్నే సమర్థించింది.

అనాడు కాంగ్రెస్ సంస్థాగత కార్యకలాపాలు ఎంత చైతన్య వంతంగా, జవజీవాలతో వుండేవో తెలియజెప్పడానికి వుదహరించాను. స్పర్థయే వర్థతే అన్నట్లుగా వుండేవి కాంగ్రెస్ పార్టీ రాజకీయాలు.

అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షతకు సంబంధించి ఉత్కంఠను కల్గించిన ఎన్నిక నాసిక్ కాంగ్రెస్‌ది. ఆచార్య జె.బి. కృపలాని, పురుషోత్తమదాస్ టాండన్‌ల మధ్య పోటీ. పేర్లు కృపలాని — టాండన్లవే కాని నిజమైన పోటీ ప్రధాని నెహ్రూ, ఉపప్రధాని పటేల్ మధ్యనే. అంత తీవ్రమైన, ప్రతిష్టాత్మకమైన పోటీ తర్వాత ఎరుగము. ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షతకు సంబంధించి ఆచార్య రంగా — నీలం సంజీవరెడ్డిగార్ల మధ్య విజయవాడలో జరిగిన పోటీ సంజీవరెడ్డి అభ్యర్థిత్వం మంత్రి వర్గంది ; రంగా అభ్యర్థిత్వం ప్రకాశం పంతులు ప్రభృతులు బలపరిచినది. అంటే అధికార కాంగ్రెస్‌కు, అనధికార కాంగ్రెస్‌కు మధ్య జరిగిన పోటీ అన్న మాట. అంత ఉద్రేకపూరిత వాతవరణంలో జరిగిన మరో ఎన్నిక శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రిగా వుండగా ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల కమిటీ సభ్యత్వానికి హైదరాబాదులో కాకాని వెంకట రత్నం — సి.హెచ్.వి. మూర్తి రాజు మధ్య జరిగినది. అదీ అధికార — అనధికార కాంగ్రెస్ వాదుల మధ్య జరిగిన పోటీయే ! ఇక మన జిల్లాకు సంబంధించి అంత బాహాబాహీగా ముఖాముఖిగా ముష్టియుద్ధంగా జరిగింది జిల్లా కాంగ్రెస్ అధ్యక్షతకు శ్రీ బెజవాడ గోపాలరెడ్డి — బొమ్మాక శేషరెడ్డి గార్ల మధ్య కావలిలో జరిగిన ఎన్నిక. గోపాలరెడ్డి వర్గం— ఏ.సి.సుబ్బారెడ్డి వర్గం తీవ్రంగా తలపడిన ఎన్నిక ఇది. తర్వాత సంస్థాగతంగా ఇంత గరంగరంగా జరిగిన ఎన్నిక నాలో జ్ఞాపకం లేదు.

కాంగ్రెస్ అధ్యక్షుడు — ప్రధానిగా వేరువేరు నాయకు లుండడం ప్రభుత్వ విధానాలలో తీవ్ర విభేదాలకు దారి తీసింది. ఆ విషయంలో ప్రధాని నెహ్రూకు, ఆయన అభ్యర్థిగా ఎన్నికైన ఆచార్య కృపలానీ మధ్య అభిప్రాయ భేదాలు కలిగాయి. ప్రధాని విధానమే కాంగ్రెస్ విధానమనే నెహ్రూ వైఖరితో

కొరవ 10 పేజీలో

పినాకిని తీరం

సభ్యత్వం లేకుండా చేశాడు !

1945లో విద్యార్థి కాంగ్రెస్ నెలకొల్పబడినప్పుడు ప్రారంభంలోనే సభ్యుడ్ని నేను. విద్యార్థి దశ దాటినప్పటి నుండి కాంగ్రెస్ సభ్యుడ్ని. కాంగ్రెస్ రెండుగా చీలిన తర్వాత నుండి ఇందిరా కాంగ్రెస్ సభ్యుడ్ని. అంతే కాకుండా, 1941 లో హై స్కూలు విద్యార్థి దశనుండి ఈనాటి వరకు ఖద్దరు ధారిని. అటువంటి నాకు ఈ సంవత్సరం కాంగ్రెస్ సభ్యత్వం లేకుండా చేసి పుణ్యం కట్టుకున్నాడు జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఆనం సంజీవ రెడ్డి. సంజీవ రెడ్డి గారి వల్ల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షతకు స్థాయి, గౌరవం, విలువ ఇనుమడిస్తాయని అభిప్రాయపడినందుకు జరిగిన శాస్తి ఇది. సభ్యత్వం లేక పోయినంత మాత్రాన కాంగ్రెస్ వాది కాకుండా పోయేదేమి లేదు.

జనార్ధన రెడ్డి గారు హైదరాబాదు కాపురమైనా ఎక్కువ సమయాన్ని జిల్లాలో పార్టీ కార్యకలాపాలకు గడిపేవాడు. ఇప్పుడు ఆయన ముఖ్యమంత్రియై నెల్లూరుకు అతిథి అయ్యాడు ; ఎక్కువ కాలం సంజీవరెడ్డి మకాం హైదరాబాద్‌కు మార్చి నెల్లూరుకు చుట్టమైనట్టున్నాడు. అధికారాన్ని అక్కడ పెట్టుకొని తాను ఇక్కడుంటే ఏం ప్రయోజనం ? శ్రీ సంజీవ రెడ్డి సభ్యత్వం విషయంలో తన బాధ్యతను సకాలంలో నిర్వర్తించ లేక పోయాడంటే ఆ దోషం జనార్ధన రెడ్డిదే కాని సంజీవ రెడ్డిది కాదు !

గతాన్ని మరువని మోహన్

అధికారము ఐశ్వర్యము మనిషి కళ్లను నడినెత్తికి తెస్తాయంటారు ; తాను అట్టడుగు స్థితి నుండి వున్నత దశకు వచ్చినా కొందరికి కళ్ళు పొరలు కమ్ముతాయంటారు ; క్రింది చూపు కనబడదంటారు ; మనుషులనుమనుషులుగా చూడలే రంటారు ; తాము అప్పుడే దివి నుండి భువికి దిగబడిన వారను కుంటారు. వారికి గతం గతమే ; కొత్త జీవితం ప్రారంభించిన తర్వాత, గతం గుర్తుకేరాదు. నడమంత్రపు సిరి అనే మాట అటువంటి వారి వల్లనే వచ్చింది. కాని పైకి వచ్చిన క్షణంలో ముందు గతం గుర్తుకు వచ్చేవారు, పైకి ఎక్కడానికి దోహదమిచ్చిన వ్యక్తులు పరిస్థితులను విస్మరించనివారు; జీవితాంతం తన పూర్వపు స్థితిలో వున్నవారి పట్ల అభిమాన ఆదరణలు ప్రదర్శించే వారు ఎందరో వున్నారు. వున్నత స్థితికి వచ్చిన తర్వాత తన పూర్వపు స్థితిని చెప్పుకోవడం అవమానంగా తలచేవారు, అట్లా చెప్పుకోవడం తన వున్నత స్థితికి రాణింపని భావించేవారూ వున్నారు. ఏమైతే నేమి పదవు — పైస మనిషిని తికమక పెట్టుంది; దానికి తొట్రుపడకుండా తట్టుకుని మామూలుగా వుండగలిగిన వాడే మాన్యుడు !

కేంద్ర ఎరువులు, రసాయనాల మంత్రి డాక్టర్ చింతా మోహన్ మొన్న తిరుపతిలో రిక్షా కార్మికులకు రగ్గులు వగైరా సహాయకాలు పంచిపెట్టి ఆ సభలో మాట్లాడుతూ తన పూర్వానుభవాల్ని స్మృతికి తెచ్చుకోవడం, వాటిని వెల్లడించడం పత్రికల్లో చదివేటప్పుడు మనుషుల స్వభావాలలోని తారతమ్యాలు మనసుకు వచ్చాయి. మోహన్ తిరుపతిలో మెడిసిన్ చదివేటప్పుడు, తన తండ్రి నెల నెల తన మెస్ బిల్ చెల్లించలేక నిస్సహాయుడైనాడట. అప్పుడు తన కనిపించిందట — రాత్రి పూట రిక్షా తొక్కి ఆ సంపాదనతో పగలు చదువు కొనసాగించాలని నిర్ణయించు కున్నాడట. కాని వెంకటేశ్వరుని కృప వల్ల తనకు రిక్షా తొక్కే అవసరం కలగకుండా చదువు సజావుగా సాగిపోయిందట. తన ఈ గత జ్ఞాపకాన్ని గుర్తుకు తెచ్చుకుంటూ, అందువల్ల రిక్షా కార్మికుల పట్ల ప్రత్యేకాభిమానం అని వెలి బుస్తూ వారికి రగ్గులు పంచి పెట్టాడట. తడ సమీపంలో వరద పర్యటన జరుపుతున్న డాక్టరుకు మార్గమధ్యంలో ఎదురుగా వస్తున్న మహిళా కూలీలు కన్పడ్డారట. కారు ఆపి వారిని పలుకరించి వారి స్థితి గతులు తెలుసుకొని కొత్త గుడ్డలు పంపకం చేసి పోయాడట. సూళ్ళూరు పేట తాలుకా సముద్రతీర కుప్పంలలో వరద నష్టాలను పరిశీలిస్తూ పేదలకు బియ్యపు సంచులు అందించాడట. అందులో ఆ బియ్యాన్ని విరాళంగా ఇచ్చిన దాతల పేరు గల చీటిని, తన నేటి ఉన్నత స్థితికి కారకులైన ఆ ప్రజలకు తన కృతజ్ఞత తెలుపుతున్న చీటిని ఉంచాడట. మరో చోట ఏదో కంపెనీ సహాయంతో పేదలకు డబ్బయ్ పక్కా ఇళ్ళు కట్టించ బోతున్నాడట.

కొరవ 10 పేజీలో


బంపర్ డిస్కౌంట్
ALLWYN DOUBLE VACUUM SEALED REFRIGERATORS
• పుష్ బటన్ డిఫ్రాస్ట్‌తో వటన్నమైన సెల్ఫ్ డ్రెయినింగ్ సిస్టమ్, ఆటోమేటిక్ రీస్టార్ట్.
• హిటాచీ సాంకేతిక విజ్ఞానంలో కంప్రెసర్
• టిల్టింగ్ బాటిల్ రేక్స్
పఫ్ ఇన్సులేషన్‌తో
బాబు ఎలక్ట్రానిక్స్
ట్రంక్‌రోడ్, నెల్లూరు. ఫోన్ : 24212.

CROWN-TV
With Technical assistance from NEC Japan

CARRINA
ఆథరైజ్డ్ డీలర్: నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు
శ్రీనివాసా సౌండ్స్ ట్రంక్‌రోడ్, నెల్లూరు

జమీన్‌రైతు

అభినందనీయం

తెలుగుదేశం ప్రభుత్వాధినేత ఎన్‌టి రామారావుచే వుద్యోగాలు వూడ బెరకబడి, పెళ్ళాం పిల్లలతో వీధుల పాల్జేయబడిన మాజీ గ్రామాధికార్లను జనార్దన రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పునఃనియమించి ఆదుకోవడం అభినందనీయం. అదీ భారతదేశం సర్వస్వతంత్ర ప్రజాస్వామ్య దేశంగా అవతరించిన పుణ్య దివసం జనవరి 26 కేదిననే దీనస్థితిలో వున్న ఈ మాజీగ్రామోద్యోగుల జీవితాలకు వెలుగు ప్రసాదించడం ఎంతో సముచితం.

ఉద్యోగం నుండి తొలగించబడిన మాజీ గ్రామాధికారులలో అర్హత గల వారందరినీ సుప్రీమ్ కోర్టు ఉత్తర్వుతో గ్రామసహాయకులుగా నియమించారు ; ఈ మాజీ గ్రామాధికార్లను పునఃనియమించడం ఏ మాత్రం ఇష్టం లేని రామారావు అధిక సంఖ్యాకులైన మాజీలను అట్టునే వదలివేసి పోయారు. ముఖ్యమంత్రి జనార్దన రెడ్డితన వాగ్దానాన్ని నెరవేర్చి ఖ్యాతుకుతెరువు కోసం చెట్టుకొకరు, పుట్టకొకరుగా చెదరి పోయిన వారందరినీ స్వగ్రామం, స్వవృత్తి, స్వజనం మధ్యకు చేర్చాడు. తమ జీవితాలలో మరలా దీపం పెట్టిన జనార్దన రెడ్డి సహాయన్ని వారెన్నడూ మరువలేరు.

నిరుద్యోగులైన మాజీ గ్రామాధికారుల సంఖ్య మొదటి కంటే తగ్గి పోయింది. విలేజ్ అసిస్టెంట్లుగా నియమింపబడిన వారు, గతించిన వారు, వేరే వృత్తులలో స్థిరపడినవారు, అర్హత లేని వారు పోగా మిగిలిన వారందరికి కూడా ప్రస్తుతం ప్రభుత్వం వుద్యోగాలివ్వలేకున్నది. గతంలో ఏ గ్రామానికా గ్రామానికి గ్రామాధికారులుండగా, ప్రస్తుతం కొన్ని గ్రామాలను గ్రూపులుగా కలిపి పార్ట్‌టైమ్ వుద్యోగమైనా వేతనం, హోదా కాస్త పెంచి గ్రూపుకొక్కొక్క గ్రామపాలకుడ్ని నియమిస్తున్నారు. ఈనాడు ఆరువందల రూపాయిల నెలసరి వేతనమనేది నేటి రూపాయి విలువను బట్టి పూర్వపు నలభై రూపాయిలతో సమానం. అటువంటప్పుడు గ్రామాలను గ్రూపులు చేసి వుద్యోగావకాశాలను కుదించ కుండా అన్ని రెవిన్యూ గ్రామాలకు ఒక్కో గ్రామపాలకుడ్ని నియమించి వుంటే అన్ని విధాల అనుకూలంగా వుండేది ; బహుళ సంఖ్యాకము, బహుళ భారము అయిపోయిన ప్రభుత్వ కార్యక్రమాలు గ్రామస్థాయిలో కుంటు పడకుండా జరగడానికి, మాజీ గ్రామాధికారులలో ఎవ్వరికీ అసంతృప్తి కలుగకుండడానికి దోహదకరంగా వుండేది. కానీ, ' రాలిన వరకే గోవిందా ' అన్నట్లుగా ప్రస్తుతానికి అదే గొప్పని సర్దుకోవాలి. నెల్లూరు జిల్లాలో 1214 రెవిన్యూ గ్రామాలుంటే వాటిని 768 గ్రూపులుగా విభజించారు. అంటే దాదాపు445 మంది వాకాసులు కావలసి వుంటుందన్నమాట !

అర్హత గల్గిన పూర్వపు గ్రామ మునసబులు, కరణాలు ప్రస్తుతం గ్రామ పాలకుల నియామకానికి అర్హులు. కానీ మునసబుల పని కరణం చేయగలడేమోగాని, కరణం బాధ్యతలను మునసబు నిర్వర్తించ గలడా ? మునసబులలో కొందరు కరణాల పని కూడా చేయగలిగి వుండవచ్చు. కానీ అందరూ చేయలేరు. అటువంటప్పుడు గ్రామపాలన సంతృప్తికరంగా జరిగే అవకాశం వుంటుందా ? ఇదివరకు సర్వే, భూమి రెవిన్యూ లెక్కలు, గ్రామపాలనా వ్యావహారాలకు తగిన ఏర్పాటు వుండేది. ఇప్పుడు నియమింపబడబోయే వారికి పీటన్నిటిలో పరిజ్ఞానము, శిక్షణ, అనుభవము వుండే వీలుంటుందా ? లేనప్పుడు కష్టం కాదా ? ప్రభుత్వం ఏ చర్యల ద్వారా ఈ లోపంలేకుండా చేయదలిచిందో చూడవలసివుంది. ప్రస్తుతం విలేజ్ అసిస్టెంట్లుగా వున్నవారి పరిపాలన, ప్రవర్తన పరమ అధ్వాన్నమని చెప్పడం నిష్ఠుర నిజం. పాత గ్రామాధికారులే ఎంతో మేలని గొర్రెలు తినే వారు పోయి బర్రెలు తినే వారొచ్చారనే చెడు అభిప్రాయం ప్రజలలో దృఢ పడిందంటే వారి తీరు ఎంత దౌర్భాగ్యమైనదో వూహించుకోవచ్చు.

పాత గ్రామాధికారులు ప్రజలకు కంఠకప్రాయులై, వీరి పీడ ఎప్పుడు విరగడవుతుందా అని ప్రజలు వెయ్యి దేవుళ్ళకు మొక్కుకున్నారు. మేమూ ఆ వ్యవస్థ రద్దుకు సంతసించిన వారమే, కానీ అనుభవం మీద పాత వ్యవస్థే గ్రామపాలనకు మేలని రుజువైంది. ప్రస్తుతం గ్రామపాలకులుగా నియమింపబడబోయే గ్రామాధికారులు ప్రజావ్యతిరేకతకు గురికారుదని, ప్రజా విశ్వాసానికి పాత్రం కావాలని కోరుతున్నాము.

జమీన్‌రైతు

12.12.1941

10 పేజీలు : అణా

సత్యాగ్రహము

యిందుర్పూరు కాపురస్తుడు కొనగళ్ళ శేషాచలం శెట్టిగారు కావలిలో 6.12.41సా. సత్యాగ్రహం చేసిరి. పోలీసు వార్ని అరెస్టు చేసి రాత్రి 8 గంటలకు వదలివేసి, తిరుగా 8.12.41 అరెస్టు చేసిరి. 8 దిన కేసు ఏమీ లేదని డిప్టీ మేజిస్ట్రేటు వారు వదలివేశారి.

నెల్లూరు జిల్లా రాజకీయ సభలు

1942 సం. జనవరి రెండవ వారంలో నెల్లూరు జిల్లా రాజకీయ సభలు వెంకటగిరిలో జరుగును. వివరాలు ముందు

క్రొత్త హాలు సినిమా

శే 10-12-41 నుంచి క్రొత్తహాలులో సినిమా ప్రారంభమైంది. హిందువులు ఎవరూ ప్రదర్శనాలకు పోలేదని వార్త

బెంజమెన్ వార్డు

నెల్లూరు అమెరికన్ మిషన్ హాస్పటిల్‌లో క్షయరోగులకుగా ప్రత్యేక వార్డు కట్టించబడింది. దానికి డాక్టర్ బెంజమెన్ గారి జ్ఞాపకార్థమై బెంజమెన్ వార్డు అని పేరు పెట్టబడింది. యీ వార్డులో ఐదుగురు రోగులుండవచ్చును. బెంజిమెన్ వార్డులో యిందు వీద క్షయ రోగులకు పాలు, కోడిగ్రుడ్లు కావలసిన యిందును. వాటికిగా నెల్లూరు పురవాసులును, ధనాఢ్యులును, దయాళువులైన వారు సహాయ పడగలరని కోరుచున్నాను.

డి.వి. రత్నం

50 ఏళ్ళ క్రితం ఈ వారం

ఉత్సవమునిషేధము

నెల్లూరు మున్సిపల్ సరిహద్దుల లోపల మేళములుగాని యేయాంటి వుత్సవములు గాని జరుగకూడదని జిల్లామేజిస్ట్రేటు గారు యిచ్చిన 144 సెక్షన్ ఆర్డరు 16-12-41 తేది మొదలు యింక రెండు నెలలు అమలులో ఉండవలసినట్లు మదరాసు గవర్నమెంటు వారు ప్రచురించిరి.

నెల్లూరు ముచ్చట్లు

అరవలది సమితి

ఆంధ్రదేశమంతా గగ్గోలు పెడుతూండే ఈ ఆంధ్రోద్యమ శుభ సమయంలోనే నెల్లూరు గరల్స్ ట్రైనింగ్ పాఠశాల డ్రిల్లు మిస్ట్రస్‌గా అరవ మాతను దింపారట 1సిగ్గు 1సిగ్గు11.

ఆ సబ్ రిజిస్ట్రార్

ముత్తుకూరు సబ్ రిజిస్ట్రార్‌గా వుండే పూడేటి అచ్చమ్మ గారి లక్ష రూపాయిల ఆస్తిని మోసవిధంగా రిజిస్ట్రార్ జరిగిందని వెనుక ప్రకటింపబడుట పాఠకులకు విదితమే. ఆ సబ్ రిజిస్ట్రారు గారిని అప్పుడు బళ్ళారి జిల్లాసిరికుప్పంకు మార్చబడి తర్వాత డిపార్టుమెంటల్‌గా విచారణ జరిగి దాని మీద వారికి రెండు సంవత్సరముల వరకు ఇంక్రిమెంటు నిలుపుదల చేసినట్లు ఉత్తరువు అయిందట.

ఇందుకూరుపేట డాక్టరు

సార్ ! కాము రావడం కొత్త అప్పుడే ఏమేమో కంప్లెయింట్లూ? అబ్బే! బాగులేదు సరుదుకోండి.

దోపిడీ దారులకు మీ పత్రిక సింహస్వప్నం కావాలి !

పదిహేను సంవత్సరాల నుంచి నేను జమీన్‌రైతు పాఠకురాలిని. ఇన్నేళ్ళలో చూడని మార్పు గత నాలుగు నెలల నుంచి చూసి ఎంతో సంతోషిందాను నిర్మొహమాటంగా, నిర్భయంగా, నిశితంగా విమర్శలు చేసే విధానం, సంపాదకీయ వ్యాఖ్యల వాడి. ప్రభుత్వ యంత్రాంగంలో జరిగే అన్యాయాలు, అక్రమాలు, మోసాలను బయటపెడుతున్న తీరు. రాజకీయాల పట్ల నిష్పక్షపాత వైఖరి జమీన్‌రైతును తెలుగు పత్రికా ప్రపంచంలోనే ప్రత్యేక స్థానంలో నిలబెడుతున్నది.

రాష్ట్ర ప్రభుత్వ అవకతవకలు, మన ఎమ్మెల్యేల నిరుద్యోగ సమస్యలు, పాపం పూటకు గతిలేని ఆ నిరుపేద శాసనసభ్యులకు జాలిలి హిల్స్ వంటి 'విలువ' లేని ప్రాంతంలో ఇళ్ళస్థలాలు పంచి పెడుతున్న సంఘటనలు, స్వార్థంతో రాజధానిలో రాజకీయ వాదులు సృష్టిస్తున్న, మారణహోమాలు, తదితరాలను మీరు కళ్ళకు కట్టినట్లు వర్ణిస్తుంటే, ఔరా మన ప్రభుత్వాల తీరు అనిపిస్తున్నది.

రూపాయి విలువ తగ్గి, ధరలు అపరిమితంగా పెరిగి సామాన్యుడి జీవితం ఒక వంక దుర్భరము – దుస్సహము అవుతుంటే– మరోక ప్రక్క ప్రభుత్వ సొమ్మును లక్షలు, కోట్లలో దోచుకుంటున్నారు సంపన్న వర్గాల వారు. జరీ అంచు ఖద్దరు దుస్తులు ధరించి, కాంగ్రెస్ వాదులమనే ముసుగులో కాంట్రాక్టుల ద్వారా, ఆర్బిట్రేషన్ క్లైయిమ్‌ల ద్వారా కోట్లు దోపిడిచేస్తున్నారు. వీళ్ళ పైళ్ళు సైతం రాకెట్ వేగంతో పరుగులు పెడుతున్నాయి. ఇటువంటి మోసగాళ్ళను, దగాకోరులను, ఘరానా బందిపోట్లను గుర్తించి, వారి అకృత్యాలను ఎప్పటికప్పుడు బయటపెట్టడం పత్రికల ధర్మం. మీ పత్రిక ఇటువంటివారికి సింహస్వప్నం కావాలి.

జనవాణి

ముఖ్యమంత్రి జనార్దన రెడ్డి గారు కూడా ఇటువంటి వారికి దూరంగా వుండాలి. తన పేరుతో ఈ పెద్ద మనుషులు చేసే దోపిడీలను సకాలంలో గుర్తించి, నివారించాలి. నెల్లూరు జిల్లా ప్రజలు గర్వపడే రీతిలో

జనార్దన రెడ్డి గారు పరిపాలన నడిపించి, భవిష్యత్‌లో సైతం ఎవరు తనను ఏ ప్రశ్న అడిగినా నిస్సంకోచంగా జవాబు చెప్పగల రీతిలో వ్యవహరించాలి.

— పద్మజ దయాకర్
ఇరాన్

పినాకిని తీరం పునర్దర్శనం

పినాకిని తీరం జమీన్‌రైతుకు జీవశక్తి వంటిది. ఆ శీర్షిక పత్రికలో మళ్ళీ ప్రత్యక్షం కావడం ఆనంద దాయకం

కె. సాయిప్రసాద్
నెల్లూరు

x x x

పినాకిని తీరం శీర్షిక మళ్ళీ చూసి సంతోషించాను. శ్రీ రామమూర్తిగారు ' వృత్తికి సెలవు ' అన్నపుడు ఎంత భాధపడ్డానో, ఇప్పుడంత ఆనందిస్తున్నాను. తిరిగే కాలు, తిట్టే నోరు వూరకుండవన్నది వాస్తవం కదా !

— వి. సుందర బాలయ్య
వాసిలి.

x x x

జమీన్‌రైతులో పినాకిని తీరం చదవడం అసక్తికరంగా వుంటుంది. ఈ శీర్షిక జమీన్‌రైతుకు ప్రాణమన్నమాట నిజం. దీనిని పత్రికలో ప్రతి వారం కొన సాగించ వలెనని కోరుతున్నాను.

డి. విద్యాంబిక
కొనవ 7 పేజీలో

నలుగురు

* ఈ పసికూనల బ్రతుకుల పట్ల జాలి చూపేవారెవరూ లేరా ?

పెళ్ళిలో వెల్ల క్రింద, ఫ్లాట్ ఫారం దిమ్మలపైన, రైల్వే స్టేషన్ బెంచీల పక్కన, మట్టిలో, మురికిలో, దరిద్ర దేవత ప్రతి రూపాలుగా, దీనంగా, దయనీయంగా పడివుండే అనాథ పిల్లలను, అరుకుక్కిలినే పసికూనలను నాయకులు, ప్రభుత్వ నేతలు, అధికారులు ఎప్పుడూ చూడరా అన్న సందేహం కలుగుతుంది. రెండు క్రైంచ పక్షుల ప్రణయానికి వేటగాడి బాణం కల్గించిన ఎడబాటులో ఆత్యంత విషాదాన్ని వీక్షించి, దుఃఖంలో, కరుణతో మనసు వెక్కిళ్ళు పెట్టగా, నిరక్షర కుక్షి అయిన వాల్మీకి ఆది కవిగా మారిపోయాడట. వంటిపై గుడ్డపీలిక లేకుండా, తైలసంస్కారం

అనాథ పిల్లలే కాదు, బాల కార్మికులని ముద్దు పేరుతో మనం పిల్చుకునే పిల్లల పరిస్థితి అంతే. హోటళ్ళలో క్లీనర్లుగా, రోడ్డు ప్రక్క బూట్ పాలిష్ కుర్రవాడిగా, రైలు పెట్టెలో నేల చిమ్మేవారిగా, మనం క్రాగి పారేసిన ప్లాస్టిక్ కాఫి కప్పుల్ని, రైళ్ళ క్రింద దూరి, ప్రాణాలకు తెగించి ఏరుకునే దౌర్భాగ్యులుగా, ఆటో వర్క్‌షాప్‌లలో అసిస్టెంట్లుగా, టీ బంకుల్లో కాఫీ మోసే వారిగా, ఎర్రగా మండే కొలిమిలో

కొరవ 10 పేజిలో

డోలేంద్ర

ఎరుగని జాట్టుతో, చిమిడి కారే ముక్కుతో, కడుపులో ఆకలి ఎలుకలకు స్థిర నివాసం కల్పించి, చలిలో, ఎండలో, వానలో వంటికి వంటి సైన చర్మాన్నే దుప్పటిగా భావించుకుని, చెత్త తొట్ల దగ్గర పుల్లాకుల్లో కుక్కలు మిగిల్చిన మెతుకులు ఏరుక తిని, ఆకలితో కాళ్ళేక రోడ్డ ప్రక్కన అట్టే సొమ్మసిల్లి పడిపోయి వుంటున్న వందలు, వేల పసికందులని ఆ వాల్మీకి మహర్షి చూడడం తటస్థిస్తే రామాయణం కాదు – రక్తాక్షరంతో విప్లవగీతాలు వ్రాసి వుండేవారు.

అయ్యప్ప భక్తుల వేలం వెర్రి – ఇంత ప్రదర్శన అవసరమా ?

స్నానానికని వచ్చిన ఇద్దరు అయ్యప్ప భక్తులను పెన్నమ్మ తల్లి తనలో కలిసేసుకున్నది. స్టోన్‌హౌస్‌పేటకు చెందిన ఇద్దరు యువకులు 30 వేది సాయంత్రం పెన్న ఆనకట్ట సమీపంలో స్నానం చేస్తుండినారట. హఠాత్తుగా వారిని నదీ ప్రవాహం తనలోకి లాక్కున్నది. ప్రక్కన వున్న వారు రక్షించడానికి చేసిన ప్రయత్నం కూడా ఫలించలేదు. రెండు రోజుల తర్వాత ఆనకట్టకు దిగువ కిలోమీటరు దూరంలో, కిసాన్ నగర్ సమీపాన వారి శవాలు తేలాయి.

జిల్లాలో అయ్యప్ప భక్తుల సంఖ్య ఏటికేడాది పెరిగి పోతున్నది– పల్లెలకు పోయినా నల్లపంచలే కనిపిస్తున్నాయి పాదపూజలు, పూలమాలలు, నడివీధిలో వెరి డాన్సులు,చెవులు పగిలే శబ్దంతో పాటులు, కన్నడిన

సింహపురి

దేవాలయంలో నెల్లా పూజలు ..... వేలం వెర్రిగా, వికారంగా వుంది.. అయ్యప్ప భక్తుల ప్రవర్తన.దేవుడి పట్లభక్తి వుండాలికాని భక్తి వున్నట్లు ప్రదర్శించడం అవసరమా ? ఇది అసలు భక్తి క్రింద పరిగణన అవుతుందా.?

హాకీ జట్టు

రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొనడానికి నెల్లూరు జిల్లా హాకీ జట్టును ఎంపిక చేశారు. ఆటగాళ్ళు పేర్లివి – ఎ. శ్రీధర రావు, పి. రామకృష్ణ, పి. రవీంద్ర కుమార్, పి. థామస్ పీటర్స్, సి.హెచ్.డి. దివాకర్, మహమ్మద్‌మైసుద్దీన్ (కెప్టన్) వి. లక్ష్మణరావు, సయ్యద్ నదిముద్దీన్, కె. రాజేష్, జి. ధనుంజయ, పి. అబ్రహాం కుమార్, ఎస్. సోమయ్య, జి. సురేష్, పి.ఎస్. నిరంజన కుమార్, ఆర్. ఎమ్. మురళికుమార్, జి. విక్టర్ ఇమ్మానుయేల్, జి. ఆర్. మణి, కె. ఇమోతి. మేనేజర్‌గా శ్రీ కె. డేవిడ్ విజయరాట్ శిక్షకుడిగా శ్రీ డి. రవి ఎంపికైనారు.

వీరిప్పుడు విశాఖపట్నంలో అంతర్ జిల్లాల పోటీలలో ఆడుతున్నారు. అక్కడ ప్రతిభ కన్పరిచే వారిలో కొందరిని రాష్ట్ర జట్టులో ఎంపిక చేసి మధ్యలో జరిగే జాతీయ పోటీలకు పంపుతారని నెల్లూరు హాకీ సంఘం కార్యదర్శి శ్రీ కె. విజయ్ రాఘవన్ తెలియజేస్తున్నారు.

ఆర్టిసి సిబ్బందిపై మళ్లీ పోలీసు జులుం

నెల్లూరు ఆర్‌టిసి బస్టాండు వద్ద మళ్ళీ ఆర్‌టిసి సిబ్బందికి, పోలీసులకు మధ్యన జరిగింది. గూడూరు డిపోకు చెందిన ఒక డ్రైవరు డ్యూటీ దిగి, తిరిగి వెళ్లడానికి బస్సుకోసం రోడ్డు

కొరవ 11 పేజిలో

నేను సైతం ..... శ్రీశ్రీ

ఈ శతాబ్దపు తెనుగు సాహిత్యాన్ని, ఒక అపురూపమైన, ఒక అద్భుతమైన మలుపు త్రిప్పిన మహాకవి శ్రీశ్రీ. ఆయన రచించిన ''మహాప్రస్థానం'' (మొదలైన గీతాలు) అందరినీ సంభ్రమాశ్చర్యాలతో ముంచి వేశాయి. ఆలోచింపజేశాయి. గురువైన గురజాడ మార్గంలో నడచిన శ్రీశ్రీ ''మంచి చెడ్డలను మార్చివేశాడు''. ఆ మార్గదర్శనంలో చెప్పలేనంత వొట్టో గుణాన్ని రజోగుణంతో మిళితం జేసి ప్రదర్శించాడు.

రజోగుణానికి ''నేను'' అన్నది మూలం. నేను, నాది, మమత, మమకారం – ఇవన్నీ సర్వమానవుల్లో దాగియున్న రజోగుణసంజనితాలే. నాటి పిల్లల మర్రిపిన వీరభద్రుడు ఈ స్పృహతోనే ''వాజీనారాణీ'' అన్నాడు.

కవుల పలుకులు

□□

రసిక్

వాజీ వల్లభుడు బ్రహ్మా. బ్రహ్మా కర్తవ్యం సృష్టి కావ్య సృష్టి కవి ధర్మం. కవిలోనూ, బ్రహ్మాలోనూ రజోగుణం దాగియున్నందున సృష్టికార్యం కొనసాగుతోంది. ఈ ''I'' స్పృహ అనండి, రజస్సు అనండి, ప్రవృత్తత్వం అనండి, దాని నుండే వెలువడుతోంది సమస్తం. ''నేను సైతం'' అన్న ఈ పదాన్ని, '' మహాప్రస్థానం '' లోని 'జయభేరి' అన్న గీతంలో ఆరు సార్లు శ్రీశ్రీ ధనుష్టంకారంలా మ్రోగించాడు. కవులు వాడే ''నేను'' అతనికే చెందుతుంది, అతని పాఠకుల్లో ప్రతి ఒక్కరికీ, ప్రపంచంలోని ప్రతి మానవునికీ చెందుతుంది. అందుకే కవుల ''I'' కారం universal (విశ్వజనిన) ''I''కారం.

కొరవ 11 పేజిలో

ముందు జాగ్రత్తకు మించిన మందు లేదు

గతం వారం కొరవ

ఈ 'సిన్డ్రామ్' పై ఇప్పటికే కెనెడా లాంటి అనేక దేశాల్లో అనేకమార్లు సుభరోగి నిపుణులు సదస్సులు జరిపి, పలు అభిప్రాయాలను, వివరించినారు. 88 జూన్‌లో ప్యారిస్‌లో కూడా ఇట్టి సమావేశం ఒకటి జరిగింది. అందులో అన్ని దేశస్థులు పాల్గొని, ముందు జాగ్రత్త చర్యలపై, వ్యాధి గూర్చిన అనేక విషయాలపై శతావధానం జరిపారు. మేగజైన్లకు, మెడికల్ జర్నల్స్‌కు, వివరాలు తెలిపారు.

PHILIPS
ప్రఖ్యాతి గాంచిన
ఫిలిప్స్ వారి
ఆథరైజ్డ్ షోరూం
ssPoint

. శిశువుల్లో వ్యాధిరావడానికి తల్లిగర్భంలో ఉండగా ఏర్పడే 'మాయ' ద్వారా రోగాన్ని పాలుపంచుకోవడం ఒక కారణం కాగా, వ్యాధికి గురైన తల్లిపాలు పంచుకోవడం మరో కారణం.

వ్యాధిని గుర్తించేందుకు 1988 చివరి వరకు అందిన పరిశోధనా సారాంశాన్ని బట్టి రెండు రకాల వ్యాధి నిర్ధారక ప్రక్రియలున్నట్లు తేలుతున్నది. ఒకటి ELISA (Enzyme Linked Immuno Sorbent Assay) రెండవది W.B. అనగా Western Blot అనేది. ఇందులో ELISA అంత నమ్మదగిన ఖచ్చితమగు పరీక్ష కాదు. 1986 ఏప్రిల్‌లో ఈ పరీక్షను పూనేలోనూ, రాయవెల్లూరులోని క్రిష్టియన్ ఆసుపత్రి లోనూ ప్రవేశపెట్టబడింది మన దేశంలో. రాయవేలూరు లోని C.M.C. హాస్పిటల్ లోని వైరస్ పరిశోధనా డిపార్టుమెంట్ వారు తమ పరిశీలనలో అనుమానం దోచిన 326 మంది రోగులను పై పరీక్ష ద్వారా రక్తాన్ని శోధించగా అందులో 36 మందికి

ఎయిడ్స్

✡✡

డాక్టర్. జె.పి. రెడ్డి
ఎంబిబిఎస్, ఎఫ్‌ఎసీఐ

AIDS వున్నట్లు ELISA పరీక్ష తెలియజేసింది. వెంటనే వారి రక్త కాంపిల్స్‌ను W.B. టెస్ట్‌కై అమెరికాలోని బెర్సిడాకు పంపారు 'రూఢి' చేసుకునేందుకు. కాని వారిలో కూడా AIDS వ్యాధి లేనట్లు ఆ పరీక్షాపరంగా తేటతెల్లమయింది.

ఇతర దేశస్థులైన కొందరు విద్యార్థులకు ఇటీవల ఈ వ్యాధి వున్నట్లు 'పూనే' లోని AIDS పరిశోధనా సంస్థకు అనుమానం కలుగగానే, ఆ దేశ ప్రభుత్వానికి తెల్పి వారిని పంపివేశారు. మనదేశంలో దాని ఉనికి ఎలా వున్నా ముందు జాగ్రత్తలనేవి ముఖ్యంగా తెల్సుకుని ఉండటం ఎవరికైనా అవసరమే. దీని విషయమై ప్రపంచ ఆరోగ్య సంస్థ (W.H.O.) దాని ప్రపంచ శాఖలన్నింటికీ ఆదేశాలు ఇప్పటికే జారీ చేసియున్నది. రోగనిరోధానికి పాటించాల్సిన పద్ధతుల వివరణ, వ్యాధిగ్రస్తుల ఆంకెలసేకరణ, వివిధ దేశ ఆరోగ్య సంస్థలు ఆచరించాల్సిన ఆచరణ, వీటన్నింటినీ విపులీకరిస్తూ వితరణంగా తన ధర్మాన్ని ఆజ్ఞల రూపంలో జారీ చేసింది. వ్యాధి అంటుకున్నాక నివారణ నిమిత్తం ఏలాంటి ఔషదం లేదు గనుక ముందు జాగ్రత్తలే ముంచుకు వచ్చే ముప్పుకు నిప్పు గనుక ఆ ముందుజాగురూకతలనేవి ఏమిటో తెల్సుకుందాం.

(1) శృంగారానికి ఎంచుకునే భాగస్వామిని పరైన రీతిలో ఎంచుకోవడం. కామ సుఖానికి అనేక కామిమల పొందును నిషేధించడం.

(2) నిరోధ్‌లు వాడటం. అయినా నిరోధ్‌లు గ్యారంటీలు కావని తెల్సుకోవడం. కొంతమటుకు మేలని గ్రహించడం.

కొరవ 8 పేజిలో

పిచ్చుకమీద బ్రహ్మాస్త్రమా ?

గూడూరు మునిసిపల్ కాంగ్రెస్ రాజకీయాలకు ఒక నిరుపేద హరిజన యువతి అన్యాయంగా బలైపోతున్నది.

గూడూరు మాజీ మునిసిపల్ చేర్మను, ప్రస్తుత కౌన్సిలరు శ్రీ పాలిపాటి మస్తానయ్య కుమారుడు మునిసిపాలిటీలోనే పనిచేస్తూ చనిపోయాడట. చట్టం ప్రకారం అతడి భార్యకు ఉద్యోగం ఇవ్వాలి. ఏడాదిన్నర కాలం తిరిగినా ఏ అధికారీ ఆమెగోడు పట్టించుకోలేదు. చివరకు ముఖ్యమంత్రి శ్రీ ఎన్. జనార్దనరెడ్డికి మొరపెట్టుకోవడంతో ఆయన హామీమేరకు మునిసిపల్ డైరెక్టర్ చేత ఆమెకు ఉద్యోగం ఇప్పిస్తూ ఉత్తర్వు చేయించాడు. ఇచ్చింది ఆయా ఉద్యోగమే. అయితే దేముడు వరమిచ్చినా పూజారి అడ్డం వచ్చినట్లు కాంగ్రెస్ కౌన్సిలర్లు కొందరు ఆమెను ఉద్యోగంలో చేరనివ్వకుండా పెడుతున్నారట. కారణం - ఆమె మామ పాలిపాటి మస్తానయ్య యువకాంగ్రెసీయుడు శ్రీ యల్లసిరి గోపాలరెడ్డితో చనువుగా వుండడం. అది గిట్టని ఇతర కాంగ్రెస్ కౌన్సిలర్లు ప్యానల్‌కమిటీ సమావేశంలో ఆమె నియామకపుటుత్తర్వు అమలుకాకుండా అడ్డుపెడుతున్నారట. ఆ కమిటీ ర్యాటిఫై చేయకుంటే ఉద్యోగంలో చేరడానికి లేదు.

పిచ్చుకమీద బ్రహ్మాస్త్రం విసిరినట్లు - పేదహరిజన యువతి బ్రతుకును అడ్డం పెట్టుకొని, రాజకీయాలు నడపడం న్యాయమా ? కాంగ్రెస్ వారు ఇంత మానవత్వరహితులై పోతున్నారేమిటి? ముఖ్యమంత్రి అయినా మందలించకూడదా ?

ఛేర్మన్ ఇంటికి పబ్లిక్ కొళాయి. !

మునిసిపల్ చేర్మన్ శ్రీమతి పద్మావతి, తన ఇంటి అవసరాల కోసం మునిసిపల్ నిధులతో కొళాయి

జిల్లా వార్తలు

వేయించుకుంటున్నదని కౌన్సిలర్ శ్రీ యల్లసిరి గోపాలరెడ్డి ఆరోపిస్తున్నారు.

చేర్మన్ గారు కొత్తగా ఒక ఇల్లు కట్టిస్తున్నరట. ఆవీధిలో పట్టుమని పది ఇళ్లుకూడా లేవు అక్కడ ఇప్పటికే ఒక పబ్లిక్ కొళాయి, ఒక హ్యాండు బోర్ వున్నాయట. పదిమంది కోసం కొత్తగా మూడవకొళాయి వేయడం అనవసరం కదా ? అన్నది గోపాలరెడ్డి ప్రశ్న కౌన్సిల్ సమావేశంలో దీనిపై డిసెంట్ కూడా వ్రాశాడు. పదవీకాలం ముగిసే సమయం - చిన్న కొళాయి పై మోజుపడ్డ చేర్మన్‌ను నిరాకరించడం తగునా, వదిలేయకూడదూ, పాపం !

దగదర్తి రోడ్డుకు ఎర్రమట్టి పూత

దగదర్తి, సిఎస్ పురం మధ్య వున్న పదిన్నర కిలోమీటర్ల రోడ్డుకు ఎర్రమట్టిని పైపూతగా వేసి బిల్లు చేసుకున్న కాంట్రాక్టర్ పుణ్యమా అని బస్‌లు రాక నానా బాధలు పడుతున్నామని ఒక గ్రామస్థుడు వాపోతున్నాడు. ఈ రెండు గ్రామాల మధ్య రోడ్డును 1971 లో కరువు పనుల క్రింద వేశారట. అది కరువు వున్నట్లే వుండడంతో 1979 లో అప్పటి ఎమ్మెల్యే శ్రీ బి. సుందరరామయ్య జిల్లా పరిషత్‌లో కదిలించాడట. అయితే వారు దాన్ని అధ్వాన్నంగా నిర్వహిస్తుండడంతో నల్లపరెడ్డి శ్రీనివాసులరెడ్డి ద్వారా ఆర్ అండ్ బి లో విలీనం చేయించారట. అదేమి ప్రారబ్ధమో— వారు మెయింటైనెన్స్ క్రింద నిధులు ఇవ్వడం, కాంట్రాక్టర్లు ఎర్రమట్టి చల్లి బిల్లులు చేసుకోవడంతోనే సరిపోతున్నది. ఇటీవల ఒక కాంట్రాక్టరు ఎర్రమట్టి ఖర్చుకూడా ఎందుకని ప్రక్కనే దొరికే బంక మట్టితో గుంటలు పూడ్చాడట.

కొరవ 7 పేజీలో



వస్త్రరూపేణ సేకరించిన విరాళాలను, వరద బాధితులకు పంచిపెడుతున్న స్టేట్ బ్యాంక్ సిబ్బంది—వినాయక్, రాజశేఖర్, మాధవన్, నారాయణరెడ్డి

ఈ సాహసానికి సత్కారం సమంజసం !

మొన్నటి వరదల్లో మల్లాం సమీపంలో పాలమడుగు వాగులో చిక్కుకున్న తొమ్మిది మందిని ప్రాణాలకు తెగించి రక్షించిన గూడూరు రూరల్ ఎస్.ఐ. శ్రీ దేవకుమార్‌ను సత్కరించడం పోలీసు శాఖ బాధ్యత అవుతుంది.



15 తేదీ సాయంత్రం చిట్టమూరు, మల్లాం గ్రామాల మధ్య వుండే ఈ వాగులో 9 మంది చిక్కుక పోయారని దేవకుమార్‌కు సమాచారం అందింది. ఆయన తక్షణమే కొందరు సిబ్బందిని వెంట బెట్టుకుని అక్కడకు వెళ్ళారట. అప్పటికే వాగు ఉధృతంగా పారుతూంది. చీకటి పడిపోయింది.

కొరవ 7 పేజీలో

శ్రీ తల్పగిరి రంగనాథస్వామి వారి దేవస్థానం

రంగనాయకులపేట, నెల్లూరు. ఫోన్ : 26456

కళ్యాణ మండపం

నెల్లూరులోని ప్రశస్తమైన శ్రీ రంగనాథ స్వామి వారి దేవస్థానం ఆవరణలో కళ్యాణ మండపం మరియు ధర్మసత్రం ధర్మ కర్తలు మరియు భక్తుల విరాళములతో నిర్మింప సంకల్పించబడి 9.12.91 తేది శుభదినాన

ఒంగోలు నియోజక వర్గ పార్లమెంటు సభ్యులు

శ్రీ మాగుంట సుబ్బరామిరెడ్డి గారిచే

శంకుస్థాపన గావింపబడినది

ఈ బృహత్కార్యమును పూర్తి చేయుటకు ఎంతయో ఆర్థిక వసతి అవసరమైయున్నది. మీ అందరి సహాయ సహకారములు, చేయూత లేనిదే పూర్తి చేయడం దుర్లభము. కావున భక్తులు, వదాన్యులు మీకు తోచిన రీతిలో, మీ మీ శక్తి కొలది విరాళము లొసంగి సహాయ, సహకారములందించమని మనవిచేస్తున్నాము.

భవదీయులు

మంకు వెంకటేశ్వర్లు— ఛేర్మన్

ఆలపాటి దశరథకుమారి, యడ్లపల్లి అమృతవల్లి, పులిమి దినకర్ రెడ్డి, ఎలమేటి చిన సుబ్బయ్య.

— శ్రీ రంగనాథస్వామి ధర్మకర్తలమండలి

17-12-91 తేది మంగళవారం వేకువ 4.30 గంటలకు

వైకుంఠ ఏకాదశి— ద్వారదర్శనము

భక్తులెల్లరు దైవ దర్శనము చేసుకొని తరించ ప్రార్థన

తిరుమల తిరుపతి దేవస్థానం వారి సౌజన్యంతో

16-12-91 తేది నుండి 14-1-92 తేది వరకు

ప్రతిరోజు సాయంత్రం 6.30 గంటలనుండి

ఉ.వే. ప్ర. శ్రీ మాన్. కె.యస్. రామానుజాచార్యులు వారిచే

' ' తిరుప్పావై ' ' పురాణ ప్రవచనము జరుగును

అందరు పై కార్యక్రమములో పాల్గొని ముక్తి మార్గమును పొందండి

భవదీయులు

ధర్మకర్తలు

మంకు వెంకటేశ్వర్లు, ఆలపాటి దశరథకుమారి, యడ్లపల్లి అమృత వల్లి, పులిమి దినకర్ రెడ్డి, ఎలమేటి చిన సుబ్బయ్య

కార్యనిర్వహణాధికారి. కె. ఎస్. నరసింహాచారి.

నెల్లూరు [illegible]
విలేఖకుడు

ముఖ్యమంత్రి

ముఖ్యమంత్రి శ్రీ ఎన్. జనార్దన రెడ్డి 21 తేది జిల్లా పర్యటనకు వస్తున్నారు. మద్రాసు మీదుగా ఉదయం 9 గంటలకు సూళ్ళూరుపేట చేరుతారు. అధికారులతో సమావేశం, ప్రెస్ కాన్ఫరెన్స్ చూసుకొని వాకాడు వెళ్తారు. భోజనానంతరం 4 గంటలకు రావిగుంటపాళెంలో వంతెన శంకుస్థాపన ; 5గంటలకు మల్లాంలో సివిఎస్ఆర్ జూనియర్ కాలేజి ప్రారంభోత్సవం, భవనాలకు శంకుస్థాపన ; రాత్రి మకాం వాకాడు. 22 తేది ఉదయం మేనకూరు ; 11 గంటలకు వెంకటగిరి. సాయంత్రం 3.30 గంటలకు తిరుపతి.

మంత్రులు

జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రవాణాశాఖ మాత్యులు శ్రీ సాంబశివరాజు 17 తేది నెల్లూరు వస్తున్నారు. జిల్లా మంత్రితో కలిసి కొన్ని కార్యక్రమాలలో పాల్గొని, 18 తేది మధ్యాహ్నం జిల్లా ప్రణాళికా మండలి సమావేశం నిర్వహిస్తారు.

గనుల మంత్రి శ్రీ మాదాల జానకిరాం నెల్లూరులో వున్నారు. ఉదయగిరిలో జరిగే ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం ఆయన పర్యటనలో ముఖ్యకార్యక్రమం.

వాతావరణం

వాతావరణం హఠాత్తుగా చల్లబడిపోయింది. మంచు కురవడం లేదనే కాని, సాయింత్రం అయ్యేసరికి చలి చలిగా వుంటున్నది. రికార్డు స్థాయి ఏమీ కాదు కాని, సాధారణం కంటే తగ్గు స్థాయిలో వుంది ఉష్ణోగ్రత. ఈ వారంలో సెల్సియస్‌లో ఉష్ణోగ్రత వివరాలివి.

తేది	గరిష్ఠ	కనిష్ఠ
7.12.91	28.3	19.6
8.12.91	29.3	19.3
9.12.91	28.3	19.8
10.12.91	28.6	20.5
11.12.91	28.3	20.6
12.12.91	27.8	22.5
13.12.91	28.7	21.0

ఘర్షణ అవాంఛనీయం

నెల్లూరు బార్ అసోసియేషన్ వారు పోలీసు దురుసుతనానికి నిరసనగా ప్రారంభించిన నిరాహారదీక్షను కొనసాగించడమే కాదు, తీవ్రతరం చేసారు. నిరాహారదీక్ష శిబిరాన్ని కోర్టు ఆవరణం నుండి ట్రంకురోడ్డులోని గాంధీ విగ్రహం వద్దకు 12తేది నుండి మార్చారు. అంతకు ముందు రోజు జిల్లాలోని న్యాయవాదులందరితో టవున్‌లో నల్లకోటులతోనే నిరసన ప్రదర్శనం జరిగింది. న్యాయవాదులు రోజురోజుకు బిగుసుకుంటున్నారు కాని, సడలింపు ధోరణి కనబడడం లేదు.

ఇంత వరకూ నోరు మెదపని పోలిస్ బైట పడింది. జిల్లా పోలీస్ సంఘం జారీ చేసిన ప్రకటనను బట్టి వారూ దీనిని ప్రతిష్ఠగా తీసుకుంటున్నారు ; తమ ఉద్యమాన్ని రాష్ట్ర వ్యాప్తం చేస్తామని హెచ్చరిస్తున్నారు ; వారూ తగ్గే సూచన ఆ ప్రకటనను బట్టి మృగ్యమే అనిపిస్తుంది. పోలిస్ ప్రకటనలో ఆ సంఘటనకు సంబంధించి జరిగిన వాస్తవం విషయం ఇదీ అంటూ వివరించారు.

న్యాయవాదుల వాదం విన్నప్పుడు వారిదే న్యాయమనిపిస్తున్నది. పోలీస్‌ది దుడుకు అనిపిస్తుంది. పోలిస్ వారి వివరణ చదివనప్పుడు అదీ ఆలోచనలో పెడుతున్నది ; వారి కథనాన్ని పూర్తిగా తోసివేయడానికి లేదని కొందరు అభిప్రాయపడుతున్నారు.

అటువంటి పరిస్థితిలో ఇరువురూ బిర్రబిగుసుకుని ఎవరి స్థానంలో వారుంటే పరిష్కారం ఎట్లా సాధ్యం ? సామరస్యంగా పరిష్కారం కాకుంటే ఈ పరిస్థితి ఎక్కడకు దారి తీస్తుంది ? ఎటువంటి పరిణామాలకు కారణమౌతుంది ? శాంతి సామరస్యాలను కోరే బాధ్యత గల ప్రతి పౌరుణ్ణి ఆందోళన పరుస్తున్నదీ సమస్య.

రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితి గడ్డుగా తయారయ్యింది ; నక్సలైట్లు పెట్రేగిపోయివున్నారు ; వరద సహాయం పేరుతో ప్రతి పక్షాలన్నీ ఆందోళనలతో వాతావరణాన్ని అశాంతి మయం చేస్తున్నాయి ; మునిసిపల్ ఉద్యోగులు మొన్నటి నుండి సమ్మె చేస్తున్నారు. ఇటువంటి సమస్యలు సవాళ్ళతో ప్రభుత్వం సతమతమవుతున్నది. ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లో కరవ మంటే కప్పకు కోపం, విడవమంటే పాముకుకోపం అన్నట్లు గౌరవనీయులు, అవమానం పాలయ్యామనే ఉద్రేకంలో వున్న న్యాయవాదులకు, తమదేమి తప్పు లేదని నిర్దోషిత్వం ప్రదర్శిస్తున్న పోలీస్‌కు ఎవరు ఏమి చెప్పి ఒప్పించగలరు, మెప్పించగలరు ? ఇరువర్గాల వారూ పట్టుదలలకు పోకుండా గౌరవ ప్రదమైన, సామరస్య పూర్వకమైన వైఖరితో పరిష్కారాభిముఖులైతే తప్ప ఈ ఘర్షణ అంతం కాదు. కలెక్టరు, ఎస్.పి. ప్రభృత వున్నతాధికారులు ; లేక పెద్దలు ఇరువురినీ సమరసపరిచే కృషికి వెంటనే పూనుకోవడం అవసరం. ఘర్షణ మాత్రం ఈ పరిస్తితుల్లో అవాంఛనీయం. ప్రమాదకరం.

"నగ్జలైటు" జాబు

చిట్టమూరు నుండి పూర్తి పేరు, దాని క్రింద 'నగ్జలైట్' అనే హోదాతో నెల్లూరులోని ఒక శాసనసభ్యుడికి ఇంగ్లీషులో టైపు చేసిన జాబు ఒకటి వచ్చింది. — నీతల తునాతునకలు చేస్తాం సుమా అనే బెదిరింపుతో.

ఆ జాబులోని విషయం వరదల సహాయానికి సంబంధించినది — దాన్ని బట్టే ఆ వ్రాసినాయిన వాళ్ళక్కి నగ్జలైటు ; ఆయన బెదిరింపు బుడ్డ బెదిరింపు అని విదితమవుతుంది.

మన జిల్లాలో కాళ్ళపాళెంలో పుచ్చలపల్లి వెంకురెడ్డిని, మద్దూరు పల్లెలో నెల్లూరు వెంకటరెడ్డిని నగ్జలైట్లు హత్యజేసిన అనంతరం, ఇదే అదననుకొని కొందరు తమ వ్యతిరేకులకు చంపుతాం అంటూ నగ్జలైట్ల పేరు ఉపయోగించుకుని జాబులు వ్రాశారు. ఆ బాపతు జాబుగానే వుంటుంది చిట్టమూరు ఇంగ్లీషు జాబు !

మధ్యలో అసౌకర్యం

వారు రాజకీయ వాదులు కాని, ఉద్యోగులు కాని ఏ ప్రజల కోసం తాము పాటుపడుతున్నామంటున్నారో, కృషి చేస్తున్నామంటున్నారో, చర్యలు తీసుకుంటున్నామంటున్నారో వారే ప్రజలను తీవ్ర అసౌకర్యానికి ఇబ్బందులకు గురి చేస్తున్నారు. అధికార్లూ అంతే, రాజకీయ వాదులూ అంతే !

7 తేది ఉదయం పది గంటలప్పుడు ఆర్.టి.సి. బస్ స్టేషన్ వద్ద ట్రంకురోడ్డు మీద ఒక సబ్ ఇన్‌స్పెక్టరు ఒక రిక్షా కార్మికుణ్ణి చితక బాదాడట. అతడు క్రింద పడి పోయాడట. ఈ దౌర్జన్యానికి నిరసనగా రిక్షాకార్మికులు, బస్ శ్రామికులు ట్రాఫిక్ బంద్ చేసేశారు. ట్రంకురోడ్డు ట్రాఫిక్ అంతా ఇరుకైన ఫత్తేఖాన్ పేట వీధి — సి.ఎ.ఎం. హైస్కూలు రోడ్డు గుండా వి.ఆర్. కాలేజి సెంటర్‌కు మరలవలసి వచ్చింది. వచ్చే పోయే వాహనాలతో ఆ ఒకటి రెండు ఫర్లాంగుల దూరం పోవడానికి ముక్కాలుగంట పట్టింది ; రాకపోకలు అంత దుస్తరమై పోయాయి. పోలీస్ కాలం మారుతున్నా తమ చేతిని నోటిని సంస్కారయుతం చేసుకోగల్గేట్లు లేదు ; ఆ జాలుంను వదలి పెట్లేట్లు లేదు !

9 తేది వరద బాధితుల సహాయం సాకుతో గాంధీ బొమ్మ వద్ద మిత్ర పక్షాల వారి ప్రదర్శన ; రాకపోకలు బంద్ ; ఇందిరా భవన్ రోడ్డు మార్గాన ట్రాఫిక్ అంతా మరలింపబడింది ; వాహనాల వారు చచ్చారు. దానికి తోడు కొత్త హాలు వద్ద రోడ్డుకడ్డంగా సిమెంటు బ్లాకులు పెట్టారు — ఏమంటే త్రైనేటి అఘాతం !

ప్రజలు చేసుకున్న ఖర్మ కాకుంటే ఏమిటిది ?

నీటి మట్టం

సోమశిల	37 టి.యం.సి.
క్రిందకు విడుదల	3600 క్యూ
కలిగిరి రిజర్వాయరు	19.9 అ
సర్వేపల్లి రిజర్వాయరు	6.6 అ
నెల్లూరు చెరువు	15.9 అ

సంస్మరణ

మా కుటుంబ శ్రేయోభిలాషి ఆత్మీయుడు
కీ.శే. దూబగుంట నారాయణరావు గారు
పరమ పదించి తే 6.12.91 దినాటికి సంవత్సరం నిండినది. వారి ఆత్మకు చిర శాంతిని చేకూర్చాలని భగవానుని ప్రార్థిస్తూ,

టెక్కేమిట్ట, నెల్లూరు — రేవూరు హనుమంతరావు, రాధమ్మ

నెల్లూరులో ఏ మహానగరానికి తీసిపోని
జెంట్స్ రెడీమేడ్ గార్మెంట్స్ షోరూం
విమల్ జంక్షన్
(విమల్ శిల్క్ హౌస్ మిద్దెమీద)
రెడీమేడ్ షర్ట్స్, టి.షర్ట్స్, ట్రౌజర్స్, జీన్స్,
కుర్తా & పైజమా సెట్స్ అందరికీ అందుబాటైన ధరలలో లభించును.





బట్టతల మీద
జుట్టు
వాడిన వారికి మా
''కామాక్షితాయి హెర్బల్
హెయిర్ టానిక్ స్పెషల్''
''వరప్రదాయని''.

నా వయస్సు 60 సం. నేను ఈ మధ్యనే రైల్వే డిపార్టుమెంటులో స్టేషన్ మాస్టరుగా రిటైరైనాను. కామాక్షి తాయి హెర్బల్ హెయిర్ టానిక్ రెండు బాటిల్స్ వాడక ముందే ఆశ్చర్యకరంగా జుట్టు మొలవడం మొదలైనది . ఈ హెయిర్ టానిక్‌ని "వరం"గా భావిస్తున్నాను.



ఎడ్రస్.
ఎ.రమణయ్య
రిటైర్డ్ స్టేషన్ మాస్టరు
11-318
అశోక్ నగర్
గూడూరు—524 101

శ్రీ సాయి హెర్బల్ లేబరేటరీస్

లైసన్స్ నెం. A/717/90/ ఆయుర్వేద
రిజిష్టర్డ్ ఆఫీసు 15/29 బృందావనం, నెల్లూరు – 524 001 (A.P)
70 Ml బాటిల్ ఖరీదు రూ. 125/- లు
కావలసిన వారు మనియార్డరు ద్వారా పొందవచ్చు.
డిస్ట్రిబ్యూటర్స్ కావలెను

నక్సలైట్లు

(మొదటి పేజీ కొరవ)

కాశ్మీర్‌లో పరిస్థితి ఇక్కడ ప్రత్యక్షమైనట్లు లెక్క. దీని సమగ్ర రక్షణలో ప్రమాదకరంగా పరిణమిస్తుందని.

ఓపిక పట్టి కొద్ది పరిస్థితి వివరించడంతో ముఖ్యమంత్రికి నక్సలైట్లతో ప్రత్యక్ష యుద్ధం ప్రకటించక తప్పలేదు. కేంద్రంతో, ఇరుగుపొరుగు రాష్ట్రాలతో చర్చలు జరిపి వివిధ కోణాలనుంచి జరగబోయే పరిణామాలను అధ్యయనం చేసి, సరిపడ్డ భద్రతా దళాల సహాయం పొంది పోలీసులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసారు.

14 తేది నుంచి మొదలు కానున్న భద్రతా దళాల సమీకరణ పూర్తయిన తరువాత వారిని కీలక స్థానాలలో నియమించి పోలీసులందరినీ సమాయత్తం చేసి ఒక్క పెట్టున తీవ్రవాద ప్రభావం వున్న జిల్లాలన్నింటిని ముట్టడించాలని పోలీసు అధికారులు పథకం పన్నారు. కానీ, వాయగ్రీవాచారి హత్య ఆ పథకాన్ని చెల్లాచెదురు చేసింది. పౌరహక్కుల నాయకుడు శ్రీ ప్రభాకర రెడ్డి హత్య, తులసి పేట, నర్మెట్లలో వెంటవెంటనే ఎన్‌కౌంటర్లు జరిగిపోవడంతో రెండు పక్షాలూ అనుకున్నదాని కంటే ముందుగా యుద్ధానికి దిగవలసి వచ్చింది. దీనితో నక్సలైట్లు జాగ్రత్త పడిపోయారు ! పరిస్థితి వారికి స్పష్టంగా అర్థమైపోయింది.

ఈ దశలో ప్రభుత్వం వెనక్కుపోలేదు ; ముందుకే పోవాలి. పోకతప్పదు కూడా ! వరుసబెట్టి జరుగుతున్న నక్సలైట్ల దాడులు, హింసాకాండవల్ల ప్రజలలో ప్రభుత్వం పట్ల నిరసనభావం ఏర్పడి వుంది. తెగించి ముందుకు పోతే, తగిన జాగ్రత్తలు తీసుకొని వున్న, నక్సలైట్లను నిర్మూలించడం అసాధ్యం. తమపై వత్తిడి పెరిగేకొద్దీ వారు రాజకీయ వాదంపై బలం ప్రయోగించి పోలీసు పథకాలను నిర్వీర్యం చేస్తారు. కిడ్నాప్‌లు, నాయకులకు వ్యక్తిగత బెదిరింపులు ఇక సర్వసామాన్యమైపోతాయి. అందులోనూ నక్సలైట్లకు పంజాబ్ తీవ్రవాదులతో, శ్రీ లంక ఎల్‌టిటిఇలతో సంబంధాలేర్పడి, అధునాతన ఆయుధాలు సమకూర్చుకున్నారు. అటవీ ప్రాంతంలో వుండే వారిని చుట్టుముట్టి, పట్టుకో వచ్చు. కాని వారిప్పుడు నగరాలలో, జనంలో కలిసి తిరుగుతున్నారు.

ఈ కారణాల వల్ల నక్సలైట్లతో యుద్ధం కొద్ది కాలంలో అంతమయ్యేది కాదు ; చాలాకాలం పోరాడాలి. అంతకాలం రక్షకదళాలను అట్టిపెట్టుకోవడం సులభం కాదు. ఇప్పుడు యుద్ధం ఆపి వెనకడుగు వేస్తే ప్రభుత్వం పరిహాసాల పాలౌతుంది. పోరులో విఫలమైతే ప్రభుత్వ మనుగడకే ప్రమాదం కల్గుతుంది. అయినా సాహసించి నిర్ణయం తీసుకున్నాడు ముఖ్యమంత్రి. పోలీసుల సమర్థత మీద ఆధార పడి వుంది పరిస్థితి ఇప్పుడు.

ఇటీవల కాలంలో నెల్లూరులోనూ నక్సలైట్ల ప్రాబల్యం పెరుగుతున్నది. కనిగిరి, కందుకూరునుంచి ఉదయగిరి, వెంకటగిరి, అత్మకూరు, రాపూరు అటవీ ప్రాంత గ్రామాలలో క్రమంగా విస్తరిస్తున్నాయి వారి కార్యకలాపాలు. పెంచలకోన అడవుల్లో స్థావరం ఏర్పాటు చేసుకొని హింసాత్మక సంఘటనలతో సంబంధంలేని సాధారణ కార్యకర్తలను గ్రామాలకు పంపి, మెల్లమెల్లగాపేద ప్రజలలో పలుకుబడి సంపాదించడానికి ప్రయత్నిస్తున్నారని వినికిడి. కూలీ రేట్లు పెంపకంలో మొదట తోక్యం చేసుకున్నారు. ఇప్పుడు సారాయి ధర తగ్గింపు ఆందోళన చేపట్టారు. రాపూరు తాలూకా తెగచెర్లలో ఈ ఆందోళన జరుపుకున్న ఇరవైమంది ర్యాడికల్స్‌ను వెంకటగిరి పోలీసులు అరెస్టు చేశారు. జిల్లాలో తీవ్రవాదుల పట్ల పోలీసులు చర్య తీసుకోవడం ఇదే ప్రథమం.

తెలంగాణా జిల్లాలలో వత్తిడి వల్ల అక్కడి ఉద్యమం నిలబెట్టుకోవడానికి, ఇక్కడ కార్యకలాపాలు తగ్గించి, అందరూ తరలి వెళ్లకారో లేక, అక్కడ పోలీసుల హడావిడి తగ్గేవరకు ఈ ప్రాంతాలకి వలస వచ్చి విస్తరణ కార్యక్రమం చేపడకారో చూడవలసి వుంది.

జనవాణి

(3 పేజీ కొరవ)

మందు ఎక్కువై ముప్పు తెస్తున్న నీళ్ళు

మంచి నీళ్ళలో క్రిమి సంహారక మందులు వాడడం మంచిదే కాని, నెల్లూరులో అవి ఇటీవల మితిమీరి పోతున్నాయి. ఈ మందుల వల్ల నీళ్ళలోని వ్యాధిక్రిములు చావడం సంగతి దేముడెరుగు : ఆ నీళ్ళు త్రాగేవారికి క్రొత్త క్రొత్త రోగాలు పుట్టుకొని వస్తున్నాయి. విషం రుచి అంటే ఇట్లా వుంటుంది అని తెలుసుకునే మోతాదులో మందులు కలుపుతున్నారు. ఎంత నీళ్ళకు, ఎంత మోతాదులో మందు కలపాలో వైద్యాధికారులను అడిగి తెలుసుకొని కలపమని మునిసిపల్ అధికారులకు నా మనవి.

ఎ. విష్ణుతేజ
నెల్లూరు

పిడబ్ల్యుడి

(మొదటి పేజీ కొరవ)

చేసారు. హై కోర్టు కేసు విచారించి కాంట్రాక్టర్లకు ఆరు నెలల జైలు శిక్ష ; ఇంజనీర్లకు జరిమానాలు తోబాటు ఒక రోజు జైలు శిక్ష విధించిందని అనధికారంగా తెలుస్తున్నది. ఇదే నిజమైతే సంబంధిత ఉద్యోగులందరికి అటోమ్యాటిక్‌గా ఉద్యోగాలు వూడిపోతాయి. ఇతరా పూర్తి వివరాలు అందలేదు. అధికారికంగా ధృవపరచుకునే సమాచారమూ లభ్యం కాలేదు.

సాహసం

(5 పేజీ కొరవ)

అయినా దేవకుమార్ సాహసించి, కానిస్టేబిళ్లను తోడుతీసుకుని వరద ప్రవాహంలో ఈదుకుంటూ, నీటి మధ్య నిలబడివున్నవారి వద్దకు వెళ్ళాడట. ఆసరికి వారిలో ఇద్దరు నీళ్ళలోకి కొట్టుకపోవడం ప్రారంభించారు. పోలీసులు తమ ప్రాణాలను పణంగా పెట్టి వారిని కాపాడి అందరినీ వడ్డుకు చేర్చారట. కానీ అందరూ కలసి ఒడ్డు చేరేసరికి అక్కడకూ నీళ్ళు ప్రవేశించాయి. పోలీసులు వచ్చిన మినీ బస్సు సైతం నీళ్ళ మధ్య చిక్కుక పోయింది. నిముష నిముషానికి పెరిగి పోతున్న నీటిమట్టం మధ్యరాత్రిప్రక్కరోజు మధ్యాహ్నం వరకు వాగులో వుండిన రొమ్మిది మంది, వారిని రక్షించను వెళ్ళిన పోలీసులుప్రాణాలు అరచేతిలో పెట్టుకొని కాలం గడిపారు. 16 తేదిమధ్యాహ్నంఒక బోటులో వారందరూ సురక్షితంగా తిరిగి వచ్చారు. ఎస్.ఐ శ్రీ దేవకుమార్ ఆ సాహసం చేయకుంటే 9 మంది అన్యాయంగా వరద పాలై వుండే వారు. అసమర్థతకు, అవినీతికి, అలక్ష్యానికి పేరు పొందిన పోలీసు శాఖలో మానవత్వం, ప్రాణాలకు తెగించే తెంపు ఉండటం నిజంగా అభినందించవలసిన విషయం. పోలీసు శాఖ ప్రతిష్టను పెంచిన ఈ బృందాన్ని ఎస్‌పి కాని కలెక్టర్ కాని ప్రత్యేక రీతిలో సత్కరించగల్గితే తక్కిన వారికి మార్గదర్శకంగా వుంటుంది. అదృష్టం బాగుండింది కాని లేకుంటే ఆ ఎస్‌ఐ సైతం నీటి పాలు కావలసిన వాడే కదా ?

జిల్లా వార్తలు

(5 పేజీ కొరవ)

ఫలితంగా బస్సులు అందులో దిగబడిపోతున్నాయి. వారు అసలు గ్రామానికి రావడమే మానుకున్నారు.

ఏమిటి అన్యాయం ? ఆర్ అండ్ బి అధికారులెవరైనా ఆ గ్రామం ఒకసారి సందర్శించి ఆ కాంట్రాక్టర్లపై చర్య తీసుకొని; తిరిగి రోడ్డు రిపేరు చేయించ కూడదా ?

శ్రీ కామాక్షి జ్యోతిష్య నిలయం

C-11, సాయికృష్ణ కాంప్లెక్స్ (మేడమీద)
కొన్నంగడ్డవారిపేట, ట్రంక్‌రోడ్
రాధాథియేటర్ ప్రక్కన, నెల్లూరు.

శాస్త్రీయ పద్ధతులలో జాతకములు ప్రాసి ఫలితములు చెప్పబడును. ముహూర్త ప్రశ్న, గృహవాస్తు విషయములకు సంప్రదించండి.

ఇల్లు అమ్మకము

నెల్లూరు, రామలింగాపురం ఎంప్లాయిమెంటు ఆఫీసు, తూర్పువీధిలోని తూర్పు వాకిలి గలిగిన 16/1401– ఏ నందు ఇల్లు అమ్మబడును. మొత్తం స్థలం 12 1/2 అంకణములు. కట్టుబడి 9 1/2 అంకణములు వాస్తు ప్రకారము నిర్మించబడి అన్ని వసతులు కలవు. విద్యా సంస్థలకు, విద్యార్థులకు కూడా ఎంతో అనుకూలమైనది. కావలసిన వారు అదే ఇంటిలోకె. కేశవరావును సంప్రదించండి.

ఇల్లు అమ్మబడును

నెల్లూరు తిప్పరాజువారి వీధి, డోర్ నెం. 16/979 (నవతా ప్రింటర్స్ ఎదురుగా) మమారు 27 అంకణముల స్థలంలో 17 అంకణముల మిద్దె, అయిదు అంకణముల రేకుల పంచ తోటి అమ్మబడును. వివర ములకు అదే ఇంట్లో మిద్దె పై విచారించండి.

WANTED RADIOGRAPHER

Urgently to a busy
BAPTIST CHRISTIAN HOSPITAL
Railway Feeders Road,
NELLORE – 524 002 (Phone : 27207)

Qualifications:
a. Intermediate passed
b. Diploma in Radiography (CMAI – 2 years course is preferred)

Contact immediately
MEDICAL SUPERINTENDENT

శ్రీ నారాయణ వనం రియల్ ఎస్టేట్స్

శ్రీ పద్మావతి కాలని
పొగతోట, నెల్లూరు

11.12.91 తేది జరిగిన ప్రథమ డ్రా విజేతలు
బంపర్ బహుమతి– బజాజ్ చేతక్
నెం. 1732
ప్లాట్లు బహుమతిగా పొందిన వారు
978, 1696, 850
విజేతలకు మా అభినందనలు.

వి. గంగాధరరెడ్డి
మున్సిపల్ కౌన్సిలర్
మేనేజింగ్ పార్టనర్

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదు

విజయమహల్ సెంటర్ బ్రాంచి
16/1600, రామమూర్తి నగర్, నెల్లూరు. ఫోన్. 27944

బంగారు వేలం

ఈ దిగువ కనుపరిచిన అకౌంటులో బంగారు నగలు కుదువ యుంచి అప్పు తీసుకుని ఎన్ని నోటీసులు పంపినను అప్పు చెల్లించి నగలు విడిపించుకొననందున వరదు అప్పు కాలూకు బంగారు నగలు 24.12.91 తేది సాయింత్రం 4 గంటలకు బ్యాంక్ ఆవరణలో బహిరంగ వేలము వేసి బాకాయిలకు మమ కట్టుకొనబడును. వేలముద్వారా వచ్చిన సైకము బాకీలకు సరిపోని యెడల చట్టరీత్యా చర్య తీసుకొని మిగిలిన బాకీ మొత్తము వసూలు చేయబడును. ఏ కారణము తెలుపకనే వేలము తేది పాడిగించుటకు కాని లేక నిలుపుదల చేయుటకు గాని బ్యాంక్ వారికి సర్వ హక్కులు గలవు.

లోన్ నంబరు.	వస్తువుల వివరం	గ్రా
19/88	బంగారు చైను, నెక్లెస్, గాజులు	153.300

ఇతర వివరములు బ్యాంకు పని చేయు వేళలలో తెలుసుకొనవచ్చును

– బ్రాంచి మేనేజర్.

డోబర్‌మన్ పుక్క పిల్లలు

మంచి జాతివి కెన్నెల్ క్లబ్ రిజిస్టర్ అయిన పుక్కకు పుట్టినవి. ఆరోగ్యంగా వున్నవి అమ్మబడును.

సన్‌దీప్
25/156, లేక్‌వ్యూ కాలనీ
పొదలకూరు రోడ్ సెంటర్,
నెల్లూరు.

ప్రకటన

నా కక్షిదారుడైన, నెల్లూరు జిల్లా, నెల్లూరు టౌన్, నవాబు పేట, కాజావీధి వాస్తవ్యుడు లేట్ బత్తిన కృష్ణయ్య గారి కుమారుడు వెంకటేశ్వర్లు ఇచ్చిన సంజాయిషీ మేరకు ఇందు మూలముగా యావన్మందికి తెలియ చేయడమేమనగా.

నా కక్షి దారుడైన బత్తిన వెంకటేశ్వర్లు మరియు అతని సోదరులు సుబ్బరామయ్య, శ్రీనివాసరావు, హిందూ అవి భక్త కుటుంబ సభ్యులు. సదరు హిందూ అవి భక్త కుటుంబమునకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తులను కలిగి ఉన్నది. ఇట్లుండుటలో 1983 వ సంవత్సరంలో సదరు సభ్యులు తమ చరాస్థులను మాత్రమే పంచుకొన్నారు. కాని స్థిరాస్థులను పంచుకొనలేదు. వారి తల్లి గోవిందమ్మ కొంత చరాస్థిని రొక్కం రూపముగా తీసుకొని అనుభవించు కుంటూ ఉన్నది. సదరు బత్తిన సుబ్బరామయ్య, శ్రీనివాసరావు మరియు గోవిందమ్మలు కలిసి ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తులను దురుద్దేశముతో పరాధీము చేయవలెనని ప్రయత్నము చేయుచున్నారు. వారు చేయు పరాధీనములు నా కక్షిదారుని బద్దకించవు. కావున యావన్మందికి తెలియ జేయడమైనది.

షెడ్యూలు

I. నెల్లూరు జిల్లా రిజిస్ట్రేషన్, నెల్లూరు సబ్ రిజిస్ట్రేషన్, నెల్లూరు టౌన్, నవాబుపేట, కాజావీధి, 50 అంకణముల స్థలంలో 26 అంకణముల మిద్దెకట్టుబడిగల Door Nos. 1/194, 1/195 & 1/196 గల మూడు ఇండ్లు.

II. ఒంగోలు జిల్లా రిజిస్ట్రేషన్, ఒంగోలు సబ్ రిజిస్ట్రేషన్, ఒంగోలు టౌన్, గానుగపాళెం, Door Nos. 21-1-56 (4) గల పుమారు 2 1/2 అంకణముల పెంకుటిల్లు.

కొండూరు శేషారెడ్డి
అడ్వకేట్
శంకరాగ్రహారం, నెల్లూరు

జీవోకర్షణ పద్యాలు

ఎన్టియారు

మనువుబాంచేరు ముందుకొచ్చేసారు
నీవు నేను సెపితె, నీర్యుకోరు

ప్రజలు, నందమూరి పడతోకు పొరదాటు
అతికేరోతె చెడ్డ, బలోచించు.

దాకయెత్తుకొని ప్రతి వూరుప్రజెవల్ల
తిరుగుకావు అశ పెరుగుతుంది
ఎక్కువైంది దాహం యేటిబారయ్యాక
రామరాను నీ లోరామారావు !

కత్తి గట్టుకావు కాంగ్రేసు పార్టీపై
దయ్యబట్టికావు దొరతనాన్ని
రాము దప్పదింతో లాభించేదేమందు
చెపికిరాదు మంచి సెపితె వినవు !

పొయిన వదవి తిరిగి పొందేది కష్టమ్ము

పర్మినెంటు గాదు ప్రతిదియింతె,
అన్ని చెంసి గూడా అడవిలో బడకావు
ఎంటియాం మాటకంటు సెలవు !

అరపరాని మోజు

అరపరాని మోజు అందచందాలన్న
ఆటవెలదులన్న అదినుండి
తప్పోవొప్పో దీన్ని తర చేంయకీల్లేదు
బాల్యమాది యీడు బ్రహ్మాదారి

ఆటవెలదులన్నె అడుగంటిపొయ్యారు
చచ్చిబ్రతకతుంది నంతపేట
అది నాలువేరు ఆరోజులికరావు
పల్లెటూరి కవికి ప్రతి చెలును !

కలెక్టరు రాజు

ఉన్న మటుకురైను వూడ్చిపారేసారు
రాజు కలెక్టరు, మోజు జాస్తి
పేదసారంగాంకే, ఏదైన అతి, చెడ్డ
క్రిందకొనది, వెనుక ముందు బర్ల?

అయ్యప్ప స్వాములు

ఏమని చెప్పదు అయ్యప్ప
స్వాములు లేగుంటపొల్లో నందులేదు
నీ 'నియమము' నిమ్ములు అపరం
ధాముని కింపితము గావు దమ్మిజైవు

ఎయిడ్స్ (4 పేజీ కొరవ)

(3) స్వజాతి సంపర్కాభిలాషుల్లో ఏ ఒక్కరి పైన్నో తమ అభిలాషను చూపించి వారి ద్వారా సంతృప్తి చెందడం. అనేక మందితో అట్టి పొత్తును పెట్టుకోక జాగ్రత్త వహించడం.

(4) కృత్రిమ పద్ధతిలో నెరిపే గర్భధారణకై వినియోగించేవీర్యాన్ని క్షుణ్ణంగా పరీక్ష చేయకుండా అనుమతి నివ్వకుండడం.

(5) రక్తదానాల సమయంలో వారి నెక్కుటిని, AIDS వైరస్ క్రిముల ఉనికికై ముందుగా తనిఖీ చేయడం.

(6) థర్మామీటర్లు, టూత్‌బ్రష్‌లు, నాలిక గీసుకునే పుల్లలు, గడ్డం చేసుకొనేందకు వుపయోగించే బ్లేడ్లు ఎవళ్ళవి వాళ్ళు భద్రపర్చుకుని వాడడం.

(7) వాడి, వెంటనే పారవేసే ఇంజక్షన్ సిరంజులను వాడటం లేదా, సిరంజీలను, సూదులను 56 డిగ్రీల సెంటీగ్రేడ్ వేడినీళ్ళలో మూడుమార్లు ఉడకబెట్టి వాడడం.

(8) రక్తదానానికి, 1977 ముందు నుండి స్వజాతి సంపర్కాభ్యాసంలో మునిగి తేలుతున్న వారి నుండి గానీ, మాదక మందుల్ని ఇంజక్షన్లరూపంలో మరిగియున్న వ్యక్తుల నుండిగానీ, వైద్యులకు ఆ వ్యాధిగ్రస్తులుగా అనుమానందోచిన వ్యక్తుల నుండిగానీ, సెంట్రల్ ఆఫ్రికా, హెయితీ దేశాల ప్రజల నుండి గానీ ఎలిసా టెస్ట్ ద్వారానైన సందేహం వ్యక్తమైన వారినుండి గానీ ఆ రక్తదానాన్ని అంగీకరించకపోవడం.

(9) వ్యాధి నిర్ధారణ అయిన తల్లి తన తనయకు పాలివ్వడం, కడిముద్దలు పెట్టడం ఆపడం అవసరం. అంతమాత్రాన తల్లి బిడ్డను ప్రక్కలో వేసుకోవడానికి అభ్యంతరంలేదు. బిడ్డను తల్లినుండి దూరం చేయాల్సిన అవసరం లేదు.

(10) హోమోసెక్సువల్స్ నుండి రక్తమే కాదు, కిడ్నీ లాంటి అంగాల్ని సహితం అందుకోకపోవడం.

(11) హోమోసెక్సువల్స్‌కు, ఎవళ్ళూ భాగస్వాములు దొరకనట్లైతే, హస్తప్రయోగమనే స్వయం సంతృప్తికి పాల్పడడం.

(12) Oral Sex మానుకోవడం.

ఇవే అంతర్జాతీయ వైద్యసంస్థల Precautionary సలహాలు. దోమలు, నల్లులు ఈ వ్యాధిని వ్యాపింప చేయజాలవు. టూకీగా చెప్పాలంటే, (a) విచ్చలవిడిగా రాసలీలకు పుల్‌స్టాప్ పెట్టడం, వింత శృంగారాలు, వికార విషయలీలను మానడం, (b) మొదటఫ్యాషన్‌గా ఆరంభమై చివరకి ఆరోగ్యానికి కాషన్‌గా మారే నల్లమందు, గంజాయి, L.S.D., మార్ఫియా, పెథిడిన్ లాంటి మాదక మందుల వాడకాన్ని ఆపడం, నోటిగుండా రతి జరిపే పద్ధతికి స్వస్తి పల్కడం, హోమోసెక్సువలిజానికి ప్రత్యేకంగా లైసెన్సులు పొందిన విలాస క్లబ్బులను మూసివేయడం, కల్చర్ పేరుతో నాగరిక ముసుగులో అనుసరించే అనేక అనాగరిక వింత, విచిత్ర, శృంగార వినోదాలను విడనాడడం, ఇత్యాదులే ముందు జాగ్రత్త చర్యలంటే.

ఈ వ్యాధిలో ప్రముఖంగా రెండు ప్రమాదాలు దేహ కణాల్లో సంభవిస్తాయి. మొదటిది శరీరమునకు గల సహజ రక్షక యంత్రాంగం, రక్షక గుణం సన్నగిల్లడం. దీనికి ఆ వైరస్ క్రిములు రక్షక గుణానికి అనువైన రక్తమందలి తెల్లకణాల్లో (T-Cells) చేరి వాటిని నిర్వీర్యం చేయడం కారణం. రెండవది శరీర కణాలకు గల 'గ్రాన్యుల్ మేకప్ రెస్పాన్స్' అనే మెకానిజం నశించడం. దీనితో ప్రకృతిలో గల అనేక వ్యాధులు నులభంగా రోగిని అవరించి, సకల రోగగ్రస్తునిగా చేస్తాయి. పిదప అదనుచిక్కితే మరొకళ్ళలో పరకాయ ప్రవేశం జేస్తాయి. ఈ రుప్పుభావాలు వలన ఏర్పడే అంతిమ దశలో కొన్ని అపాయకర పరిణామాలు సంభవిస్తాయి. తొలిదశ గురించి, మలి దశగురించి, అందుపొడగూపే వ్యాధులు, నలతలు ఇప్పుడు చెప్పుకుందాం.

ప్రథమదశలో శరీరమందలి లింప్స్ గ్రంధులన్నీ వాస్తాయి. ముఖ్యంగా మెడవద్ద, చంకల్లో, గజ్జల్లో ఇవి ఎక్కువగా అగుపిస్తాయి. ఈ వాచిన లింపుగ్లాండ్సు కదలాడుతూ, విడిగా వుండి ఏలాటి నొప్పినీ కల్గించకుండా వుంటాయి. ఇవి ఇలాగే 1 నుండి 3 సెంటీమీటర్ల వ్యాసం గల సైజులో వుంటాయి. మూడు మాసాల మొదలు మూడు సంవత్సరాల వరకు అలానే వుంటాయి. ఎల్లప్పుడూ దేహం జ్వరపూరితమై రాత్రివేళల్లో అధికంగా చెమట పుట్టూ వుంటుంది. 10 వారాల్లో 10 Kg లు బరువు తగ్గి ఆకలి సన్నగిల్లి నెలల తరబడి పొడిదగ్గు వుంటుంది. చర్మంపైన, నోటిలోన, కంటిలోన, పింకుకలర్ చుక్కలు ఏర్పడ్తాయి. కాని వీటివలన ఎట్టి ఇబ్బందీ వుండదు. బాలిక సైన తెల్లగా ఈస్ట్‌ఫంగస్ వ్యాధి ఏర్పడటం, పురీష ద్వారం వద్ద, యోని వద్ద మెనీలియల్ లేదా ఫంగల్ వ్యాధులు రావడం జరుగుతుంది. తలకొప్పి, కళ్ళకు మసక, కడుపు వైరస్ మెదడుకు సోకితే యతమతం సంభవిస్తుంది.

(కొరవ మరు వారం)

పంచాంగము

ముక్కోటి ఏకాదశి

తేది 17 మంగళవారము ముక్కోటి ఏకాదశి. 16 తేది సోమవారం సాయంత్రం గంట 6.00 లకు మూల కార్తె ప్రారంభము. ధనుర్మాస ప్రారంభము.

డిసెంబరు తిధులు

మార్గశీర్ష శుద్ధ

తేది 14 శనిశ్చరవారం. గం. 10.35 వ
తేది 15 ఆదివారమువారం గం 11.10 వ
తేది 16 సోమవారమువారం గం 11.20 వ
తేది 17 మంగళవారమువారం గం 10.45 వ
తేది 18 బుధవారమువారం. గం 9.45 వ
తేది 19 గురువారమువారం గం 8.25 వ
తేది 20 శుక్రవారమువారం 6.50 వరకు

స్వయంపాకుల శ్రీనివాసులు ఎం.ఏ

MEENAKSHI SUNDARAM MICA MINES PVT. LTD.,

REGD. OFFICE :
No. 20, RUTLANDGATE
IV th STREET, MADRAS – 600 006.

NOTICE

To : Share holders

Sri P. Sanath Kumar Reddy (Managing Director) has by a Notice bearing date 25th November 1991 issued by him to the shareholders of the Company called for the Annual General Meeting of the Company to be held on 23rd December 1991 at 10.00 A.M. at the Registered Office of the Company.

The above Notice has been issued by Sri. P. Sanath Kumar Reddy without authorisation from the Board of Directors of the Company. The Notice is hence invalid and without any legal effect. In the circumstances the Board of Directors of the Company at their meeting held on 12th December 1991 have resolved to withdraw and supercede the said notice.

Accordingly you are intimated that the notice dated 25th November 1991 issued by Sri P.Sanath Kumar Reddy for the Annual General Meeting to be held on 23rd December 1991 is withdrawn and superceded, that no Annual General Meeting can be or will be held on that date, and that the Board of Directors will in due course convene the Annual General meeting by a valid Notice to be issued to you after the accounts of the Company for the year ended 31st March 1991 are audited, for which purpose M\s P.Srinivasan & Co., have been appointed as the Auditors of the Company at the Board Meeting held on 14th November 1991.

BY ORDER OF THE BOARD

For **MEENAKSHI SUNDARAM MICA MINES PVT. LTD.,**

Sd/– **P. SEETHARAM REDDY**

Chairman.

సినిమా సినిమా

మళ్ళీ తెరకెక్కనున్న భానుమతి లైలా మజ్ను

ఎం.ఎస్. పిక్చర్స్ వారి ప్రేమమణ్ణా ''దాదాపు నలభై సంవత్సరాల క్రితం వెలువడి గొప్ప సంచలనాన్ని సృష్టించింది. ఎం.ఎస్.ఆర్. భానుమతి రామకృష్ణ సినీ[illegible] కస్తూరి [illegible] శ్రీరంజని, [illegible] హేమలత, ఎలిటి [illegible] నటించారు. [illegible] సంగీతం సమకూర్చిన ఈ [illegible] పాటలు ఇప్పటికీ [illegible] ఆకర్షిస్తున్నాయి. పి. రామకృష్ణ దర్శకత్వం వహించిన ఆ చిత్రం తమిళంలోనూ సూపర్ హిట్ అయింది. ఇప్పుడు అదే చిత్రాన్ని డాక్టర్ భానుమతి రామకృష్ణ స్వీయ దర్శకత్వంలో నిర్మించడానికి సన్నాహాలు చేస్తున్నారు. సంగీతం. ఇళయరాజా. ప్రశాంత్ హీరో.

అలోచించదగ్గ విషయం

విశాఖపట్నం దగ్గర ఇటీవల జరిగిన సంఘటన .... ఒక చిత్రం షూటింగ్ .... హీరోయిన్ రాక కోసం ఎదురు చూస్తున్నారు – ఆ యూనిట్‌లోని మిగతా వారు మాటింగ్ చూడటానికి వచ్చిన గుంపులో ఓ నడి వయస్కుడు ఏదో పేపరు చూస్తూ నిల్చుంటే అతను నిర్మాత దృష్టిని ఆకర్షించాడు. ఆయనకు సినిమాలంటే తెగ పిచ్చి అనుకున్నాడేమో – ''ఏం పెద్దాయినా ? ఈ సిటీలో ఏ చిత్రం బాగా ఆడుతోంది ?'' అని అడక్కుండా వుండలేక పోయాడు నిర్మాత. ఆ వ్యక్తి పేపరు మడిచి ''ఎన్ని చిత్రాలు బాగా ఆడటం లేదో చెప్పమనండి. ఇట్టే ఏకరువు పెట్టేస్తాను ''అన్నాడు టక్కున. దానితో నిర్మాత గొంతులో పచ్చి వెలక్కాయ పడ్డట్టు అయింది. ఆ వ్యక్తి అమాయకుడేం కాదు. కాస్త విజ్ఞతగల వ్యక్తి అని ఇంతలో గుర్తించిన నైరక్టరు ''అలా వినుక్కుంటూపోతే మిటి సార్ ! ఇప్పుడొచ్చే సినిమాలు అంతగా బాగుండడం లేదా ?''అని అడిగాడు. అంతే ఆ వ్యక్తి ఆవేశంతో ఇలా చెప్పసాగాడు : ''టిక్కెట్ల రేట్లు పెంచి, ప్రేక్షకులపై మరింత భారం మోపారు. ఆ వచ్చిన సుంకంలోంచి నిర్మాతకు రాయితీలిస్తున్నారు. ఎందుకు ?ఏ మాత్రం ప్రయోజనం లేని అవకతవక సినిమాలు తయారు చేస్తున్నందుకా ? అసలు ఎరువులు, చేనేత వస్త్రాములు, ఇండి గింజలు, నిత్యావసర వస్తువులకు సబ్సిడీలు ఇవ్వడంలో అర్థముందికాని మన రాష్ట్రంలో తీసే ప్రతి అడ్డమైన చిత్రానికీ సబ్సిడీ ఏమిటండీ ? అసలు వీళ్ళు తీసే చిత్రాలలో తెలుగుతనం ఏ మాత్రం అఘోరిస్తున్నది. ? కథ తమిళంలోనో, మలయాళంలోనో బాగా ఆడిన పరభాషా చిత్ర కథ, హీరోయిన్ ఏ బొంబాయి నటో అయివుంటుంది. ఒక్కోసారి హీరో

కొరవ 11 పేజీలో

మలుపు తిరిగిన నటి షబ్నం గొడవ

నిర్మాత పై మానభంగం కేసు

''నాని '' చిత్రం షూటింగ్‌లో పద్మజా ఫిల్మ్స్ ప్రొడక్షన్స్ కంట్రోలర్ రవిశంకర్ పై హీరోయిన్ షబ్నం అసిస్టెంటు సాయి [illegible] గాయపరచిన విషయం [illegible] చిలికి గాలివాన అయింది. షూటింగ్‌లో ఏ మాత్రం [illegible] షబ్నం ప్రొడక్షన్‌లోనే ఇంత నాటకం జరిగిందని నిర్మాతలు ఆమెపై హత్యా ప్రయత్నం కేసు పెట్టారు. డబ్బిస్తామని చెప్పి నానిలో ఆమెను రేప్ చేయబోయినట్టు నిర్మాతల మీద షబ్నం మానభంగ యత్నం కేసు పెట్టింది. ఇందులో యదార్థమేదో, అసలు దోషులు ఎవరో పోలీసులు త్వరలో తేల్చుతారో లేక ఉభయుల రాజీ వల్ల కేసులు కొట్టి వేయబడుతాయో ఏమిటో వేచి చూడాలి. నిర్మాతలకిది తొలి చిత్రం షబ్నంకు ఇది హీరోయిన్‌గాయిన్‌గా తొలితెలుగు చిత్రం. ఒకరిమీద ఒకరు మరింత బురద చల్లుకోకుండా సామరస్యంగా ఈ గొడవను పరిష్కరించుకోవడం ఉభయులకూ మంచిది. అసలీ చిత్రం షూటింగ్ ఒకే

కొరవ 11 పేజీలో



నిరోష

బూతుల పంచాంగం తప్ప ఏముంది 'తరంగాలు' లో?

ఊరి వెలుపల ఒక పెట్రోలు బంకు. ఆ బంకులో చక్రవర్తి (వినోద్ కుమార్) పని చేస్తూంటాడు. ఇతనికి [illegible] (బాబూ మోహన్) అ[illegible]గా వుంటాడు. పెట్రోలు బంకు సమీపాన ఒక టీ కొట్టు. దాని యజమాని చుక్కమ్మ (సై

చి

విజయ). చక్రవర్తి ఒక విప్లవ తరంగం. కాని, చుక్కమ్మలు హాస్యతరంగాలు.

[illegible] ఊరిలోపల ఒక భవంతి. అది [illegible] పెద్ద కృష్ణమనాయుడిది (నర్రా). ఇతనొక దుర్మార్గపు

త్ర

తరంగం. కృష్ణమనాయుడు ఊరూరు లక్ష్మి (సంధ్య) కాలు జారి నేల రాలి దరి చేరలేని తరంగం. ఈ తరంగాల సమ్మేళనంతో దర్శకుడు కోడి రామకృష్ణ ''తరంగాలు'' చిత్రం రూపొందించాడు.

జీవిత సాగరంలో ఈ తరంగాలు ఎలా తలలెత్తాయి, ఎలా

స

తరంగం. అశోక్ (అశోక్) కాలేజీలో చదువుకుంటాడు. ఇతనొక తొలి తరంగం. భావన (నిరోష) సుడిగుండంలో చిక్కుకున్న తరంగం. డాక్టర్ కవిత (కవిత) ప్రేమయుద్ధం సంధికి ఒక రాయబార

పయనించాయి, ఎలా తలక్రిందులయ్యాయి, ఎలా క్రింద పడి పైకి లేచాయి అన్నదే ఈ చిత్రం కాలూకు కథా కమామీషు.

ఊరి పెద్ద కృష్ణమనాయుడికి, విప్లవ తరంగం

మా

చక్రవర్తికి మధ్య విరోధం ఏర్పడుతుంది. కృష్ణమనాయుడు చక్రవర్తి పై రకరకాలుగా కక్ష సాధిస్తూంటాడు. ఇది యిలా వుండగా చక్రవర్తి భావనను ప్రేమిస్తాడు. మధ్యలో కృష్ణమూర్తి సన్నిహితుడు అశోక్ భావనను

మానభంగం చేస్తాడు. ఆ మూలంగా భావన తల్లి అవుతుంది. పనిలో పనిగా అశోక్, కృష్ణమనాయుడు తూతురు లక్ష్మినిగూడా మానభంగం చేస్తాడు.

చక్రవర్తి, భావనల మధ్య.

ష్ట్ర

పడి వచ్చాడు కాబట్టి భావనను అతనికే ఇచ్చి వివాహం చేసేందుకు డాక్టర్ కవిత నిశ్చయిస్తుంది. కాని, భావన మీద కక్ష సాధించాలన్న ఉద్దేశంతో అశోక్ భావన బిడ్డను అపహరించుకొని పోతాడు.

మధ్యలో లక్ష్మి, అశోక్‌ను అడ్డగించి పిస్టల్‌తో కాల్చి చంపి అతని పై తన ప్రతీకారం తీర్చుకుంటుంది. అలా కాల్పులలో లక్ష్మి కాలు జారి కొండ మీద నుంచి క్రింద పడి చనిపోతుంది. చక్రవర్తి, భావనలు ఒకటవుతారు.

కొరవ 11 పేజీలో



డాక్టరేట్ కోసం లక్ష్మి తపన

150 చిత్రాలలో నటించి, కొన్ని చిత్రాలకు దర్శకత్వం వహించిన లక్ష్మి ''75 ఏళ్ళ భారతీయ సినిమా రంగంలో మహిళల స్థానం''. అనే పుస్తకాన్ని రచించి, డాక్టరేట్ కోసం ప్రయత్నిస్తోంది. ఆమెకు తప్పకుండా ఆ గౌరవ పట్టం లభిస్తుందని ఆమె సన్నిహితులాంధ్రు ఆశిస్తున్నారు. లక్ష్మి దర్శకత్వం వహించిన ఒక తమిళ చిత్రం త్వరలో విడుదల కానున్నది.

''మల్లెల బాబ్జీ''

సినిమా రంగంలో ఎన్నడో వ్రేళ్ళూనిన కుటుంబ ప్రాబ్యం అంతకంతకు ప్రబలిపోతూంది. కాపునాడు ప్రొడక్షన్స్ అనే సంస్థ ఎన్నో మలుపులతో సంచలనం సృష్టించిన మల్లెల బాబ్జీ మహాన్మరణం ప్రేరణతో అదే పేరున ఓ చిత్రాన్ని నిర్మించడానికి సన్నాహాలు చేస్తోంది. ఈ చిత్రంకి శే. వంగవీటి మోహనరంగారావుకు అంకిత మివ్వబడుతుందట. ఆనవరి మొదటివారం నుంచి విజయవాడలో ఒకే షెడ్యూల్లో షూటింగ్ పూర్తి చేసుకుంటుంది. కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం, నిర్మాత బంగ్లెడ్డి వరసింహారావు.

పార్టీ ఎన్నికలు (2 పేజి కొరవ)

ఏకీభవించలేక వ్యక్తిత్వం గల కృపలానీ తన పదవికి రాజీనామా ఇచ్చి తప్పుకున్నారు. అప్పటి నుండి ప్రధానిని అనుసరించిన వ్యక్తే కాంగ్రెస్ అధ్యక్షుడిగా వుంటూ వచ్చారు ; ప్రత్యక్ష ఎన్నిక స్థానంలో నామినేషన్ పద్ధతి ప్రవేశించింది. అప్పుడే పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ నాయకత్వ విషయంలో నెహ్రూ, లాల్‌బహదూర్ శాస్త్రి గారం వరకు ఏకగ్రీవ ఎన్నికే గాని, పోటీ అలోచన వుండేది కాదు. శాస్త్రి తర్వాత నాయకత్వ ఎన్నిక వచ్చేసరికి ఇందిరా గాంధీ, మొరార్జీ దేశాయ్ మధ్య పోటీ ఏర్పడింది. కాంగ్రెస్ అధ్యక్షుడుగా కామరాజ్ 'అభిప్రాయ సేకరణ' అనే క్రొత్త ప్రక్రియను ప్రవేశ పెట్టి, ఆ పేరుతో మెజార్టిజం చేసి అధిక సంఖ్యాక సభ్యులు ఇందిరా గాంధీ అధ్యర్థిత్వానికి అనుకూలమని తీర్పు ప్రకటించి ఆమెను ప్రధానిని చేసారు. అదేకాదు ప్రధాని, పార్టీ అధ్యక్షుడుగా ఒకే వ్యక్తి వ్యవహరించే సాంప్రదాయాన్ని నెహ్రూ ప్రవేశ పెట్టగా, ఇందిరా గాంధీ దాన్ని శాశ్వతపరచింది. నెహ్రూతో కృపలానీ వలె, ఇందిరా గాంధీతో కాంగ్రెస్ అధ్యక్షుడుగా కామరాజ్ విభేదించి వ్యతిరేకే అయినా, ఈనాడు పి.వి. నరసింహారావు వరకు ఆ తోడు గుర్రాల స్వారి కొనసాగుతున్నది.

రాష్ట్రంలోనూ అంతే, ప్రదేశ్ కాంగ్రెస్ నేత నుండి మండల కాంగ్రెస్ అధ్యక్షత వరకు ముఖ్యమంత్రి నామినేషన్లే అమలు జరుగుతున్నాయి. అయన కీలు బొమ్మలే పార్టీ పదవుల్లో వుంటున్నారు. కాని ఇందిరా గాంధీ, ఆ పిమ్మట రాజీవ్ గాంధీ ముఖ్యమంత్రులకు ముక్కుతాడు గానో మూతాలను ప్రోత్స హించడానికో, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షతకు నీరుగాతమ పలుకబడిలో వుండే వారిని నియమించే సాంప్రదాయం ప్రవేశపెట్టారు. నేడు ముఖ్యమంత్రి జనార్దన రెడ్డి – పి.సి.సి. అధ్యక్షుడుహనుమంతరావు మధ్య ఘర్షణ 'విభజించిపాలించు' అనే వారి విధానం పుణ్యమే !

స్వాతంత్ర్యానంతరం అటు వంటి సాంప్రదాయంతో వారసత్వంతో నడుస్తున్న కాంగ్రెస్‌లో ఈనాడు ఎన్నికలు అనడం ఒక ఫార్స్ కాదా ? సంస్థాగత ఎన్నికలు ఏనాడు ప్రజాస్వామ్యయుతంగా జరిగాయి కాబట్టి ఈనాడు జరగడం లేదని వాపోవడం ? వాటి మీద అలజడి ఆందోళన వెర్రి తనం కాదా ? అధిష్టానవర్గం ఎవరిని అభిమానిస్తుంది, ఏమని అడేశిస్తుందని ఎదురు చూడడం తప్ప ఎన్నికలు – సభ్యత్వాలను గూర్చి వివాద పడడం హాస్యస్పదం కాదా ?

కాంగ్రెస్‌లో స్వాతంత్ర్యానికి ముందైన సంస్థాగత ఎన్నికలు ప్రత్యక్షంగా ప్రజాస్వామ్య బద్ధంగా జరిగేవి. ఇతర పార్టీలది పుట్టినప్పటి నుండి నామినేషన్ దారే !

– శ్రీరామమూర్తి

పినాకిని తీరం (2 పేజి కొరవ)

డాక్టర్ చింతా మోహన్ వరదల కర్వాత ప్రతి శని, ఆది వారాల్లో ఢిల్లీ నుండి వచ్చి మూడుసార్లు తన నియోజక వర్గంలో పర్యటించినప్పుడు పత్రికలలో వచ్చిన వార్తలు అవి. ఆయన మొన్న 7,8 తేదిలలో కూడా తిరిగి పోయాడు. డాక్టర్ మోహన్ వరద బాధితులకు చేసిన సాయం ప్రభుత్వ నిధుల నుండి కాదు. పెద్ద కంపెనీల నుండి వస్తురూపేణా సేకరించి తన నియోజక వర్గ ప్రజలకు అందించాడట. అదిఒకవిశేషంకాగా మరో విశేషం ఢిల్లీలో మంత్రిగా వుండి మామూలు పార్లమెంటు సభ్యులు అంతగా పట్టించుకోని బాధిత ప్రజల పరామర్శ 'సాయక కార్యక్రమాలలో విస్తృతంగా పాల్గొనడం !

చెప్పదలచింది పర్యటన సహాయక కార్యక్రమాలను గూర్చికాదు. సాధారణంగారాజకీయ వాదులు వైఖరి ఇంట్లో వున్నప్పుడు ఒక విధంగా, వేదిక ఎక్కినప్పుడు మరో విధంగా వుంటుంటుంది. ఇంట్లో దర్పం చూపేవారు ; పలుకే బంగారం అనుకునే వారు వేదిక ఎక్కితే ప్రజల పట్ల ఎక్కడ లేని ప్రేమాభిమానాలు ఒలకలో స్తుంటారు. డాక్టర్ మోహన్ ఎక్కడైనా ఒకే రకంగా, అతి సామాన్యంగా, అతి నిరాడంబరంగా, అత్యంత ఆప్యాయంగా వుంటారని ఆయన్ను ఢిల్లీలో అధికార పీఠంలో చూచిన వారు, కలుసుకున్న వారు చెప్తుంటారు; నిరాడంబరత, నమ్రత, నోటి నిండా పలకరింపు, మర్యాద మన్ననా డాక్టర్ మోహన్‌లోని ప్రత్యేకంగా చెప్పదగిన గుణాలంటారు. ఒకసారి విద్యావంతుడైన ఒక ఎస్.సి యువకుడు ఉద్యోగార్థియై ఆయన దగ్గరకు వచ్చాడట. బాబు సూటు, భారీదైన వాచితో దర్జాగా వుండినాడట ఆ కుర్రవాడు. మంత్రి డాక్టర్ మోహన్ అతని మొహాన్నే అడిగాడట – పేదవాడనుకునే వాడు ఇంత ఆడంబరంగానా ఉండవలసింది, అని నాలుగు అడిగి, తనను చూడమన్నాడట. మోహన్ మామూలు దుస్తులతో సాదా సీదాగా చెప్పులతో సింపుల్‌గా వుండినాడట. సహాయం చేసిన వారిని – ఆ సహాయం ఎంత చిన్నదైనా – మరచి పోకుండటం మోహన్ సహజ స్వభావాల్లో మరొకటుంటారు.

అరుగున వుండి సైకి ఎదిగి గతాన్ని మరువకుండా మామూలుగా వుండే డాక్టర్ చింతా మోహన్ వంటి వారి విషయం వింటే గౌరవం సదభిప్రాయం కల్గుతుంది. కొత్తధనికఅధికారపెద్దలందరూ, ఈ విధంగా వుంటే ఎంత బాగుంటుందా అనిపిస్తుంది.

డాక్టర్ చింతామోహన్ నెల్లూరీయుడే అయినా, నేను ఆయన్ను ఇప్పటివరకు చూడలేదు, మాట్లాడలేదు. ఆయన 'ఇమ్మార్టైరు' పాఠకుడని కూడా నేనునుకోను.

N.V.L.

సణుగుడు (4 పేజీ కొరవ)

నిపు ఎగదోసేవాడిగా, తమ బరువును మించిన సుత్తితో ఇనుమును వంచే వాయగా ... వివిధ రూపాలలో, ఎప్పుడు ఎక్కడకు వెళ్ళినా హృదయం ఘనీభవించే – గుండెనిరయ్యే విషాదకర, విదారకర, పరిస్థితిలోకన్పించేఅనంఖ్యాకబాల కార్మికులకు ఈ ప్రభుత్వం, ఈ సమాజం, ఈ రాజకీయ వ్యవస్థ, ఈ అధికార యంత్రాంగం చేస్తున్న అన్యాయాన్ని, ద్రోహాన్ని, దుర్మార్గాన్ని,దారుణాల్ని చూస్తే కడుపు మండి పోతుంది.

వెనుక బడిపోయిన వారమని గోలచేసి రాయితీలు, రిజర్వేషన్లు, పదవులు, లైసెన్సులు, పర్మిట్రములు పొందటానికి వీరు దళితులు కారు ; వెనుక బడిన తరగతుల వారు కారు ; కులాల వారు కారు. మైనారిటీ వర్గ ప్రతినిధులు కారు.. ప్రభుత్వంలో శిశు సంక్షేమ శాఖ అనేది ఒకటి వుందని, పచ్చటి చెట్టుపై గొంగళి పురుగుల్లాగా ఆ శాఖను ఆశించి రాష్ట్రంలో మంత్రులుంటారని, ఐఎఎస్ వంటి పెద్దపెద్ద చదువులు చదివిన అధికారులు వుంటారని,తమ పేరుతో కోట్లాది రూపాయిలు దిగుమ్రింగుతూ, కార్లు, విమానాలలో షికారు తిరుగుతుంటారని ప్రతిఏటా తమ, పేరిట బాలల దినోత్సవాలు జరుగకాయని పెద్ద పెద్ద స్టైవ్ స్టార్ హోటళ్ళలో పంచభక్ష్య పరమాన్నా లారగిస్తూ తమ మేలుకోసం ఏమి చేయాలి అని సదస్సులు నిర్వహిస్తుంటారని వీరికితెలియదు.

వారికి తెలిసిందల్లా ఆ పూట కడుపులో ఆకలి మంటలు చల్లార్చుకోవడానికి అడుక్క తినడమో, అంత కంటే హీనమైన పరిస్థితులలో ఎక్కడో ఒక దగ్గర పని చేయడం మాత్రమే!

వారి ప్రపంచం చాలా చిన్నది. పేదరికం ఒక్కటే ఆ ప్రపంచంలో వారికి నెచ్చెలి ! పుస్తకాల సంచులు మోయవలసిన వయసులో బూట్ పాలిష్ డబ్బాల తిత్తి భుజానికి వ్రేలాడేసుకొని తిరుగుతున్న పదేళ్ళ ప్రాయం పిల్లల్ని చూస్తే,ఆడుకోవాల్సిన సమయంలో ఎంగిలి ప్లేట్లను ఎత్తుతున్న పసికందులను చూసినపుడు, అమ్మానాన్నల లాలనతో మదిగారాలు పడవలసిన వయస్సులో (స్కూడ్రైవర్ సరిగా పట్టుకోలేదని మొట్టికాయలు తింటున్న నిర్భాగ్యులు కళ్ళలో పడినపుడు, అమ్మ చేతి గోరుముద్దలు తినాల్సిన ఆరేళ్ళ పసికూన ఆకలితో దీనంగా మన ముందు చెయ్యి దాచి నిలబడినప్పుడు హృదయం ఎంతగా పరితపించి పోతుందో చెప్పలేము.

బాలకార్మిక నిషేధ చట్టం తయారు చేసి చప్పట్లు తట్టించుకోవడం తప్ప ప్రభుత్వాలు వీరి కోసం ఏమీ చేయడం లేదన్నది వాస్తవం. ఆ చట్టాలు కాగితాల స్థాయి దాటి ఆచరణకు రాలేదన్నది మరొక వాస్తవం. ఆదివారం అంగడి తలుపు తీసి వుంటే, ఎక్కడ లేని ఆగం చేసి, కార్మిక చట్టాలు వల్లించి, జేబులు నింపుకు పోయే లేబర్ ఆఫీసర్‌లెవరూ, ఏ ఒక్కరి దగ్గర కూడా పసి పిల్లల చేత ప్రమాదకర పనులు చేయిస్తున్నందుకు ప్రశ్నించినట్లు నేను వినలేదు.

బాల కార్మికుల చట్టం అమలు చేయడం అలివి కాని పరిస్థితిలో, కనీసం పిల్లలను పనిలో పెట్టుకున్నప్పుడు వారి భుక్తికి సరిపడే జీతం చెల్లించాలని, వారికి తగిన విశ్రాంతి ఇవ్వాలని చట్టం చేయవచ్చు కదా ? కనీస వేతనాల నిబంధనను వీరికి వర్తింప చేయవచ్చు కదా ? హోటళ్ళలో, వర్క్‌షాప్‌లలో పొద్దుటి నుంచి అర్ధరాత్రి వరకు పని చేసే పిల్లలకు ఇచ్చే జీతం ఎంతో తెలుసా ? రెండు రూపాయిలు. కేవలం రెండంటే రూపాయిలు.ఈ బిచ్చం డబ్బుకోసం వారు తమ పసిజీవితపు సౌఖ్యాన్ని, బాల్యాన్ని, క్యాగం చేస్తున్నారు. సమాజంలోని ఏ వర్గమూ వీరిపై జాలి ప్రదర్శించదు. సానుభూతి చూపదు.సారాయిరేటు తగ్గించాలని, కూలి రేటు పెంచాలని తుపాకి పట్టుకొని బెదిరించే నక్సలైట్లు సైతం ఈ పసికందులకు కనీసం కడుపునిండా తిండి పెట్టమని ఏ యజమానినీ ఆదేశించినట్లు నేను వినలేదు.

కులమత వర్గ రహితంగా, ఆదాయం పరిమితి పెట్టకుండా, ఎటువంటి నర్తిపికేట్లు అడగకుండా పన్నెండేళ్ళ లోపు పిల్లలు ఎందరుంటే అందరూ ప్రభుత్వ హాస్టళ్ళలో వుండి, తిని, చదువుకొనే వసతి కల్పిస్తే తప్ప ' రేపటి పౌరులు' గా మనం పెద్ద పెద్ద పదాలతో పిల్చుకునే వీరికి న్యాయం జరగదు. ఓట్ల కోసం నల్లిడి బియ్యం పంచి, వరదలు, కుఫానులు వస్తే డబ్బు వెదజల్లి ప్రజలను ఆదుక్కునే జాతిగా మారుస్తున్న, ప్రభుత్వాలకు ఈ హాస్టళ్ళ నిర్వహణ పెద్ద భారం కాదు.రాష్ట్ర జనాభాలో పది శాతం ఈ ప్రాయపు పిల్లలనుకుంటే అరవై లక్షల మంది అవుతారు. అందులో ఏభై లక్షల మంది ప్రభుత్వ నిర్వహణకు వచ్చినా ఒక్కొక్కరికి నెలకు రూ. 400 లు ఖర్చు పెట్టినా ఏడాదికి 200 కోట్లకు మించి ఖర్చు కాదు. నల్లిడి బియ్యానికి తగలేసే 700 కోట్లు, సాంఘిక సంక్షేమం పేరిట దుబారా చేస్తున్న రెండు మూడు వందల కోట్లు,పెద్ద పెద్ద వ్యాపారస్తులకు రాయితీల క్రింద ఇచ్చే వందల కోట్ల పన్నుల మొత్తంలో నుంచి ఏ ఒక్క భాగం దీనికి కరలించినా – భవిష్యత్ తరమే బాగుపడుతుంది.

సింహపురి (4పేజి కొరవ)

వెలిడి వుండినాడట. బ్రాంచ్‌కు అడ్డంగా వున్నాడనే కారణంతో వాలుగన చూసి ఎస్.ఐ అతడ్ని ఏదో అన్నాడట. ఇద్దరికీ మాటామాటా పెరిగింది. తక్షిన డ్రైవర్లు ఈ వాగ్వివాదంలో తోక్యం చేసుకోవడంతో చిన్న సమస్య కాస్త పెద్దదై , డ్రైవర్లు బస్సులు తెచ్చి రోడ్డుకు అడ్డంగా నిలబెట్టేశారు. గంట పేపు ఎక్కడి బ్రాంచ్ అక్కడ బంద్. డివిజనల్ మేనేజర్ శ్రీ నాగరాజా తోక్యం చేసుకొని అందర్నీ సర్ది, బస్సులు అడ్డం తీయించి, సమస్య పరిష్కరించారు.

ఆర్‌టిసి బస్టాండు దగ్గర ఇటువంటి సంఘటన జరగడం గత మూడు నెలలో ఇది రెండవసారి. పోలీసుంకు వోరు కాస్త, ఆర్‌టిసి సిబ్బందికి మూకలం కాస్త.

జర్నలిస్ట్‌ల సభ

నెల్లూరు జిల్లా వర్కింగ్ జర్నలిస్ట్‌ల యూనియన్ సమావేశం 30 తేది సాయంత్రం కస్తూరి బాకళాక్షేత్రంలో జరిగింది. జర్నలిస్ట్‌కు సంబంధించిన రాష్ట్రస్థాయి సమావేశమే నెల్లూరులో జరపాని రెండు, మూడేళ్ల క్రితం ప్రయత్నించారు. కాని దేనికింతటికీ వీతులు తెప్పే పాత్రికేయంలో ఎక్యత, పరస్పర స్నేహభావం లోపించడం వల్ల అది సపలం కాలేదు. ఇన్నాళ్లకు కనీసం జిల్లా స్థాయి సమావేశాన్నై నా జరపగల్గినందుకు సంతోషించాలి.

సమావేశాన్ని గనుల మంత్రి, పాత్రికేయ మిత్రులు శ్రీ మాదాల బాలకిరాం అధ్యక్షీంచారు. పత్రికల భయం వుండబట్టి రాజకీయ నాయకులు ఈ మాత్రమైనా భయభక్తులతో వున్నారని, లేకుంటే పరిస్థితి మరింత విషమించి వుండేదని ఒక్కుక్కున్నారాయన. ఒంగోలు ఎమ్మి శ్రీ మాగుంట సుబ్బరామిరెడ్డి, జిల్లా ఎస్పీ శ్రీ డేగాసరసింహారెడ్డి, కల్టెర్ శ్రీ కె.రాజా, యూనియన్ జాతీయ ఉపాధ్యక్షుడైన నెల్లూరు ఇండియన్ ఎక్స్‌ప్రెస్ విలేకరి శ్రీ చూర్ణ చంద్రరావు తదితరులు మాట్లాడారు. వృద్ధ పాత్రికేయులు శ్రీ తుండి విశ్వనాథం, శ్రీ పత్తి సుబ్బారావు, శ్రీ పి. గోపాకృష్ణ లను సన్మానించారు.

టీచర్ల సంఘం

ఎ.పి.టి.ఎఫ్. జిల్లాకౌన్సిల్ సమావేశం ఈ నెల ఎనిమిదవ తేది టౌనుహాలులో జిల్లా శాఖ ఉపాధ్యక్షుడు శ్రీ వి. చంద్రయ్య అధ్యక్షతన జరిగింది. జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. అధ్యక్షుడుగా శ్రీ వి. సుందర రామిరెడ్డి, ఉపాధ్యక్షులుగా శ్రీ సి. మస్తాన్ రెడ్డి, శ్రీ వై. పిచ్చయ్య, శ్రీ ఎఫ్. కోశేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా శ్రీ కె. సుబ్బారెడ్డి, కార్యదర్శులుగా శ్రీ ఎస్.కె. సలాం సాహెబ్, శ్రీ డి. దశరథరామిరెడ్డి, సి.హెచ్. పుల్లయ్య, శ్రీ డి. శివకుమార్, శ్రీ వి. తిరపతి రెడ్డి ఎన్నికైనారు.

సినిమా

(9పేజి కొరవ)

కూడా తెలుగువాని నటుడు ! సంగీత దర్శకుడు తమిళుడు. ఇతర సాంకేతిక విభాగాల్లో కూడా తెలుగువారిని వేళ్ళ మీద లెక్కెట్టొచ్చు దర్శకుడు మలయాళి. నిర్మాతోక్కడే తెలుగోడు. అందుకని మన రాష్ట్రంలోనే నిర్మాణించాడా ? ఈ తెలుగు చిత్రానికి సబ్సిడీయా ! అటు నిర్మాత నష్టపోకుండా ఇటు ప్రేక్షకుడు కాస్తో కూస్తో ప్రయోజనం పొందేందుకు ఇచ్చేవ్యాఖ్యానమొత్తం సబ్సిడీ కదా ఈ సబ్సిడీ ఇది వరకు ఏభైవేలుగా పాయలుండేది. ఇప్పుడు మూడు లక్షలకు పెరిగింది. ఇది ప్రభుత్వమిచ్చిన వరమని ప్రతి వారు హర్షధ్వానాలు చేశారు. ఆ తరువాత రాష్ట్ర చలన చిత్రాభివృద్ధి సమితి కొందరి గుత్తాధి పత్యంలోనే వుందని వీళ్ళలో వీళ్ళు సినిమా వార పత్రికలో తూర్పారా పట్టారు. ఇవన్నీ చూస్తుంటే మనకేమనిపిస్తుంది ? ఈ సబ్సిడీలు. ఈ అభివృద్ధి పథకాలు వీటి తీరు తెన్నుల్లో ఏవో లొసుగులున్నట్లు అర్థమవుతుంద్ కదా ? సబ్సిడీని ఓ అదాయంగా భావించి నిర్మాతలు ఏదో లబ్ధిపొందుతున్నారని అనుకోడానికి అస్కారముంది కదా ! ప్రతి నిర్మాతకు మూడు లక్షల చొప్పున దాదాపు కోటిన్నర రూపాయల ప్రజాధనం సబ్సిడీ రూపంలో దుర్వినియోగమవుతుందన్న భావన ప్రజలకు కల్గడం సహజమే. మొత్తం మీద ఈ సబ్సిడీల వల్ల ప్రయోజనం శూన్యం.అసలు ఈ సబ్సిడీలు ఆర్థిక వ్యవస్థకు కళంకం.అంచేత రాష్ట్రంలో తయారయ్యే అన్ని చిత్రాలకు అని కాకుండా. ఉన్నతమైన సాంకేతిక ప్రమాణాలతో అంతర్జాతీయ స్థాయిలో కీర్తి ప్రతిష్టలు తెచ్చి పెట్టే ఆరోగ్యవంతమైన ప్రయోజనాత్మక కళాత్మకచిత్రాలు ఎంపిక చేయడానికి సమర్థులైన న్యాయ నిర్ణేతలను నియమించి అత్యుత్తమైన ఓ అయిదో ఆరో చిత్రాలకు మాత్రమే ప్రోత్సాహక సబ్సిడీలను ఇవ్వమనండి. అప్పుడు మంచి చిత్రాలు ఎందుకు తయారు కావు ?'' అని ఆ వ్యక్తి గుక్కతిప్పుకోకుండా ఇచ్చిన సుదీర్ఘోపన్యాసాన్ని అక్కడున్న వారంతా చెవులప్పగించి విని ఆ తర్వాత ఆ పెద్ద మనిషిని మరచి మూటింగ్‌లో మునిగిపోయారు.

కాస్సేపయ్యాక ఆ పెద్ద మనిషి నవ్వుకుంటూ వెళ్ళిపోయాడు.

"వెంకయ్య మహాత్మ్యం"

''వెల్లూరు జిల్లా వాగుల వెల్లటూరు గ్రామంలో అతి సాధారణమైన వ్యక్తిగా జన్మించిన వెంకయ్య. ఆధ్యాత్మిక పరిజితి పొంది, తన మహిమలు, లీలలద్వారా అవధూత కోటిగా ప్రకాశించి, వెంకయ్య స్వామిగా ప్రసిద్ధి పొందాడు. ''అన్నారు కోడూరు ఆనందరావు. ఈయన ఆనంద్ ఆర్ట్స్ పతాకంలో నిర్మించే ''శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి మహాత్మ్యం'' చిత్రానికి ఈరోజునే పాత్రధారుల ఎంపిక చేసి చిత్రీకరణ మొదలెట్టారు.

మూస చిత్రాలు

హైదరాబాద్ దూరదర్శన్ కార్యక్రమాలు నానీరకంగా ఉన్నాయి గనుక ఇతర వినోదమేమి ఆక్షేపనీయకాలు. హింస వగైరాలు తెలుగు ప్రేక్షకులు చూడడానికి ఇష్టపడకారు గనుక అలాంటి చిత్రాలనే తీస్తున్నాం అని ప్రేక్షకులు తెలియజేయాల్సిన అవసరం ఏర్పడింది ఈనాడు. కాకపోతే మూస చిత్రాలు కవ్వు. అదృష్టవశాత్తు హైద్రాబాద్ దూరదర్శన్ కార్యక్రమాలు కాస్త మెరుగు పడితే మూసరకం సినిమాలను ఇక పట్టించుకోరు ప్రేక్షకులు.

షణ్ముఖం

(9 పేజి కొరవ)

షెడ్యూల్‌లో నెల్లూరులోని మూర్తికావలసింది. ఈ జాప్యానికి కారణం హీరోయిన్ అని నిర్మాతల ఆరోపణ. త్వరలో విడుదలయ్యే ఈ చిత్రంలో దేవి ఫాలిని, చరణ్‌రాజ్ షణ్ముఖం. కోటశ్రీనివాసరావు, దారుమోసన్, పి.ఎల్. నారాయణ, సుధాకర్, ఆనంత్ ప్రసాద్, కె.కె. శర్మ, రాజీవ్, పి.జె. శర్మ, సాయికుమార్, వంకా ముఖ, జయలలిత, సంగీత, జ్యోతి నటించారు. కథ, కొమ్మినాపల్లి గణపతిరావు, మాటలు, దివాకర్ బాబు, సంగీతం, చక్రవర్తి, నిర్మాతలు, వి.వి.కె. రెడ్డి, జి. ఉపేంద్ర రెడ్డి, స్టిల్స్‌పై, దర్శకత్వం, కృష్ణమోహన్ రెడ్డి.

"సీతాపతి ! చలో తిరుపతి"

విజయబాపినీడు దర్శకత్వం వహించే చిత్రాలకు విచిత్రమైన పేర్లుంటాయనే విషయం సర్వవిదితమే. డబ్బు సంపాదించడానికి హీరో తిరుపతి వెళ్తాడట. అక్కడేం సంపాదిస్తాడో చిత్రం చూసి తెలుసుకోవాలట. తిరుపతిలోనే డిసెంబరు 16 నుండి ఒకే షెడ్యూల్లోమాటింగ్ ముగుస్తుంది. రాజేంద్రప్రసాద్, వాణీ విశ్వనాథ్, ఐశ్వర్య. కోట శ్రీనివాసరావు, మల్లికార్జున రావు, పి.ఎల్. నారాయణ, నిర్మల, అనిత, జయలలిత, విజయదుర్గ పాత్రధారులు.

శ్రీశ్రీ

(4 పేజి కొరవ)

నేను సైతం గతంలో ప్రపంచాగ్నికి సమిధ నొక్కటి ఆహుతిచ్చానని, విశ్వ వృష్టికి అశ్రువొక్కటి ధారపోశానని,భువన ఘోషకు వెరి గొంతుక విచ్చి మేళానని చెబుతూ ఆ చేసిన సేవకు ఫలితంగా ప్రపంచాభ్యుదయ తెల్లరే పై పల్లవిస్తానని, విశ్వవీణకు తంత్రినై మూర్చనలు పోతానని, భువన భవనపు బావుటానై పైకి లేస్తానని గేయాన్ని ముగిస్తాడు శ్రీశ్రీ.

ఎందరో సమిధలు వేస్తేనే ప్రపంచాగ్ని రగుల్కొనేది. ఎందరో అశ్రు బిందువులు రాలిస్తేనే విశ్వదృష్టి తోరుగా కురిసేది. ఎందరో తమ వెరివో, మొరివో గొంతుకలరు విస్తేనే భువన ఘోష బయలుదేరేది. దానికి నా వంతు నేను చేస్తేనే తప్ప అష్టం పూర్తికాదు, వీణ నుండి మూర్చనలురావు. భువనంపై బావుటా లేవదు. ఆభువన భవనపు నిర్మాణంలో అనేకులు ఇటుకలుగానూ, కొయ్యలుగానూ, ద్వారాలుగానూ, కిటికీలుగానూ, గోడలుగానూ, ఇలా అనేక విధాలుగా రూపొందవచ్చును. కాని ఆ భవన నిర్మాణానికి సంకల్పించిన అందరినీ ఉత్తేజ [illegible] ప్రోత్సహించిన కవిలోని ''నేను'' మాత్రమే బావుటాగా పైకి లేస్తుంది. ఉడుత సాయం మొదలు కొని నామనుమంతుని సాయందాకా అందుకొని కట్టించిన సేతువు మూలంగానే ''సేతురాముడు'' అన్న పేరు వచ్చింది. ఆ సేతురాముని సృష్టించింది హాల్మిక్, రంగనాథుల్లో దాగిన ''నేను'' లేగదా. ఫలితార్థం కవి ''భువన భవనపు బావుటా'' యని.

సమీక్ష

(9 పేజి కొరవ)

కథ చాలా విధాలుగా మామూలు కథగానే వుంది. మానభంగానికి గురైబిడ్డతల్లి అయిన భావనను పెళ్ళి చేసుకునేందుకు చక్రవర్తి ముందుకు రావటం బాగుంది, కానీ భావనను మోసంతో మానభంగం చేసి దూరంగా నెట్టివేసిన దుర్మార్గుడు ఆశోక్, పశ్చాత్తాపాన్ని నటిస్తూ రాగానే అతనితో భావన పెళ్ళి నిశ్చయించటం బాగులేదు. అందులోనూ అశోక్ వెన్నెముక విరిగిన అవిటి వాడు కూడాను. కాలేజి ఆవరణంలో అమ్మాయిల పట్ల అబ్బాయిల ప్రవర్తన కొంత అతిగా వుంది.

అదేమి పొయ్యేకాలమోగాని కాస్త నీతిగా చిత్రాలు తీస్తున్న దర్శకులు కూడా బూతుల పంచాంగపారాయణం ప్రారంభించారు. ఈ చిత్రంలో బూతుల ప్రవాహనం ఎక్కువగావుంది. బాబూ మోహన్, వై. విజయ హాస్య సన్నివేశాల్లో వినిపించే వన్నీ బూతులే. ఈ చిత్రం కోడి రామకృష్ణ దర్శకత్వపు స్థాయిని దిగజార్చింది.

నటీ నటులంతా సమర్థవంతంగా నటించారు. తనికెళ్ళ భరణి కలం బూతులు ప్రాసినంత కోరుగా మిగతా చోట్ల కనిపించలేదు. దేవేంద్రన్ సంగీతం, సిరివెన్నెల, కొన్నవిత్తుల పాటలు అంతంత మాత్రంగానే వున్నాయి. కె.యస్. హరి ఫోటోగ్రఫీ గొప్పగా వుంది.

***

జమీన్ రైతు చందా

సంవత్సరానికి : రూ 75/- చ

అర్ధ సంవత్సరము : రూ 40/- లు

ఇండ్లు అమ్మబడును

నెల్లూరు సంతపేటలో 9 అంకణముల స్థలంలో 3అంకణముల కట్టుబడి, 10 అంకణముల స్థలంలో 6 అంకణముల కట్టుబడి, అన్ని సౌకర్యములు కల మిద్దె యిండ్లు అమ్మబడును.

వివరములకు

పెరల్ ఏజన్సీస్

కృష్ణకాంప్లెక్స్, లోమ్మామారవయ్యవీధి

కోడూరు ప్రి.డి.ము కోర్టులో

E.P. 15/91

OS 63/87

ఆంధ్రాబ్యాంకు కోడూరు DHr

వపని వెంకటరమణయ్య వగైరా JDr

To

2. శ్రీ ఇరువూరు వెంకయ్య

S/o. రోశినాయుడు

గంధవరం, నెల్లూరు జిల్లా.

DHr, డిక్రీదారికి గాను మీ ఆస్తిని వేలమునకు కోరినందున మీరు పై కోర్టు వారి ఎదుట ఉదయం 10 గంటలకు 22-1-92 తేదిన హాజరై మీకు గల ఆక్షేపణలు తెల్పుకొనని యెడల మీ పరోక్షమందు కేసు తీర్మానించబడును.

S.L.V. రమణారెడ్డి

DHrఅడ్వకేట్

నెల్లూరు అ.డి.ము. కోర్టులో

OS 787/89

State Bank of India– Mypadu, Represented by Manager

Vs

1. నాగల్ల వెంకటు నుబ్బయ్య వగైరాలు

9. నాగల్ల కమలాకరు

S/o. నుబ్బయ్య

కొమరికగ్రామం. ప్రతివాదిలు.

నోటీసు

పై నంబరున వాది 2330 – 62 లన్నా, దావా ఖర్చులు, దరిమిల్లా వడ్డి కోరి దావా చేయునారు. మీకు గల ఆక్షేపణలను 26.12.91 ది పగలు 10 గంటలకు పై కోర్టుకు హాజరై తెలుపు కోవలసినది లేని యెడల మీ పరోక్ష మందు తీర్మానించబడును.

S.V.Sarma

Advocate for Petitioner

In the court of the MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL VIJAYAWADA

M.V. O.P 345/90

Shaik Ensha valli petetioner

Basha Mohiddin Respondents and others

(2nd respondent) T.S Devasagayam

s/o chellappa

owner of lorry T.N.A.7031

c/o Basha Mohiddin

Pedagurapadu

Nellore District

Take Notice that the above case stands posted to 27-1-92 for the appearence of above named Respondent before the above court at 10.30 AM If he faild to attend as above the matter will he decided in his absence.

Advacate for peetioner

K.V.K.D.N.V.PRASD

ADVOCATE

LIBRRARY STREET BEHIND A.K.T.P.M School

Satyanarayana puram

VIJAYAWADA -520011

ఆహ్వానము

శ్రీ వాసవి ప్యాడి అండ్‌రైస్ ట్రేడర్స్ యాజమాన్యంలో

మేము నెల్లూరు మండలం పొట్టేపాళెంలో అధునాతనంగా నిర్మించిన

శ్రీ దేవి రా & బాయిల్డ్‌రైస్ మిల్

13.12.91 తేది శుక్రవారం ఉదయం 9.30 నుండి 10.30 గంటల మధ్య

శ్రీ జె.కె. రెడ్డి M.L.A

ఛైర్మన్, ఆం. ప్ర. పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ

ప్రారంభించెదరు

శ్రీ బి. సంతోష్ బాబు A.C.A

నెల్లూరు APSFC బ్రాంచి మేనేజరు

మిషనరీ స్విచ్ ఆన్ చేసెదరు

శ్రీ Ch. వెంకటేశ్వర్లు B.Com.,

శ్రీ సర్వోదయ కాలేజ్ గవర్నింగ్ బాడీ మెంబర్

ఆఫీసు & గోడౌన్ ప్రారంభించెదరు

అందరికీ ఇదే మా ఆహ్వానం

భవదీయులు

కె. సురేష్ రెడ్డి, కెప్టెన్ ఎ.ఎస్. రెడ్డి

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zamin Ryot Press, Nellore OFFSET printing at Nayagara Books Pvt. Ltd. Nellore